నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 22 డిసెంబరు 2024 పేజీలు 8



8 లో...

## శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పణ

సారె, వడి బియ్యం సమర్పించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు

### రాష్ట్రంలో వేలాది ఎకరాలు కొట్టేసిన

# వైకాపా ముఠా





- రెవెన్యూ సదస్సుల ద్వారా ఒక్కొక్కటిగా బయటికొస్తున్న అరాచకాలు
- భూకబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతున్న కూటమి ప్రభుత్వం
- బాధితులకు న్యాయం జరిగేలా వేగవంత చర్యలు తీసుకుంటాం
- అయ్యపురాజుపాలెం, పాదిలి రెవెన్యూ సదస్సులో డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

మద్రిపూడి, మేజర్‌న్యూస్: అధికారాన్ని అడ్డుపెట్టుకుని అయిదేళ్ల కాలంలో వైసీపీ భూమాఫియా ముఠా రాష్ట్రంలో వేలాది ఎకరాలు కొట్టేసిందని, నేడు జరుగుతున్న రెవెన్యూ సదస్సుల ద్వారా ఒక్కొక్కటిగా అరాచకాలు బయటపడుతున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. శనివారం మద్రిపూడి మండలం అయ్యపురాజుపాలెం, పాదిలి మండలం పాదిలిలో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 3లో





## 21 మందికి రూ.54 లక్షలు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు శనివారం అందజేశారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలో వైద్య సహాయం పొంది వైద్యఖర్చులు భారమై సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా సీఎం చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలో 21 మందికి 54 లక్షల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

కలెక్టరేట్ పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేసిన కలెక్టర్ అన్సారియా, జేసి, అధికారులు



8 లో...

## క్లీన్, గ్రీన్ ప్రకాశంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సూరారెడ్డిపాలెంలో కలెక్టర్‌తో కలసి పర్యటించిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశంలో ప్రజలు భాగస్వాములై గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా శనివారం ఉదయం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామీ, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి టంగుటూరు మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి, ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సూరారెడ్డిపాలెం ఎస్సీకాలనీ సందర్శించి పారిశుధ్య ఏర్పాట్లను, సైడు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని



తాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. దీనికి స్పందిస్తూ మూడు రోజుల్లో వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలోనే గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని చెప్పారు. క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం లక్ష్యంతో ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రజలను కూడా ఇందులో భాగస్వాములను చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం డ్రైవ్ మోడ్‌లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే అన్నీ గ్రామాల్లో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలని విజ్ఞాన్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాజిద్ పాషా తెలిపారు. స్థానిక కళాశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ, దయ, కరుణ అన్నారు. ప్రతిఒక్కరి పట్ల ప్రేమ, దయ శాంతిని కలిగి ఉండాలని చెప్పిన జీసస్ బోధనలు అనుసరణీయమన్నారు. దేవుడు ప్రతిఒక్కరికి శక్తినిస్తాడని, మన గురించి కాకుండా సమాజం గురించి కూడా ప్రతి ఒక్కరు ఆలోచించి సరైన మార్గం లో పయనించాలని కోరారు. అనంతరం పాస్టర్ రాజు కేకును కత్తిరించి క్రిస్మస్ సందేశాన్ని అందించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రిజ్వానా, ఉపాధ్యాయులు రవి, ఎల్ వి ఆర్, వెంకటేశ్వరమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ వినియోగదారుల దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా కళాశాల, బాపట్ల నందు వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం జరిగినది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. నాగమణి అధ్యక్షత వహించారు. లీగల్ మెట్రాలజీ విభాగం డిప్యూటీ కంట్రోలర్ కె. బిజాక్ ముఖ్య అతిథిగా పాల్గొని తూనికలు కొలతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయి బాబు మాట్లాడు తూ వినియోగదారుల చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.వి రమణారావు, అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలామ్, డాక్టర్ భాస్కర్ రావు, సుశీలవతి, నాగ మల్లేశ్వరి, నైమిషా వసంత తది తరులు పాల్గొన్నారు. లీగల్ మెట్రాలజీ విభా గం ఇన్స్పె క్టర్ రామదాసు వివిధ రకాల కొలతల గురించి వివరించారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా, పిట్టల వాని పాలెం మండలం, ఖాజీపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మండేవారిపాలెం ఎంపీపీ స్కూల్ లోని పిల్లలకు గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్న రాజు ఆధ్వర్యంలో, జగన్ - కోన యూత్ సహకా రంతో నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమం లో మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ అమర్ బాబు, మాజీ జడ్పీ హైస్కూల్ చైర్మన్ గుమ్మడి సీతయ్య, వైఎస్ఆర్‌పి యూత్ నాయకులు మంద్రు వంశి, పేర్ని రిషి, జంగం మహేష్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా మురళీధరరావు





రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పంతాని మాట్లాడుతూ కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఆయకట్టు చివరి భూమికి సాగునీరు అందించడమే లక్ష్యంగా విధులు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో నీటి సంఘాలు పునర్జీవం పోసుకుంటున్నాయని అన్నారు. వ్యవసాయ రంగానికి నీటి సంఘాల అధ్యక్ష పదవులు చాలా కీలకం అని బాధ్యతాయుతంగా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తానని చెప్పారు. ఈ మేరకు నూతనంగా ఎంపికైన పంతాని మురళీధర్ రావుకు, బాపట్ల జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి, కొలుసు పార్థసారధి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు, ప్రత్తిపాడు శాసనసభ్యులు బి రామాంజనేయులు, రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, వై. ధర్మ తేజ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎట్టకేలకు డెల్టా రైలు నిలుపుదలకు మోక్షం



వేమూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: డెల్టా రైలు వేమూరులో హాల్టు కోసం ఎట్టకేలకు మోక్షం లభించింది. గత ఐదు సంవత్సరాలుగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రైలు ప్రయాణికులు చేసిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న రైల్వే ఉన్నతాధికారులు డెల్టా రైలు వేమూరు, భట్టిప్రోలు మండలం పల్లికోనలలో నిలుపుదల చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 23 నుంచి సికింద్రాబాద్ నుంచి ఉదయం బయలుదేరి రేపల్లె వెళ్లేడెల్టా రైలు వేమూరు,పల్లికోన స్టేషన్‌లలో ఆగుతుంది.గత ఐదేళ్ల క్రితం కరోనా సమయంలో రైళ్లురద్దు చేసి తిరిగి పునరుద్ధరించిన సమయంలో కొన్ని రైల్వేస్టేషన్లలో హాల్టులు ఎత్తివేశారు. ఆ నేపథ్యంలో వేమూరు రైల్వే స్టేషన్‌లో కూడా డెల్టా రైలు ఆగకుండా వెళుతూ ఉండేది. అప్పటినుంచి ఈ ప్రాంత ప్రజలు అనేక పర్యాయాలు ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు విన్నవించుకున్న ఫలితం దక్కలేదు. అయితే రైల్వే ప్రయాణికుల సంఘం నుంచి తటవర్తి సాంబశివరావు మరికొందరు స్థానిక ఎంపీ బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందించగా దీనిపై ఎంపీ, రైల్వే శాఖ మంత్రిని కలిసి డెల్టా రైళ్ల నిలుపుదల గురించి వివరించి నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో డెల్టా రైలు నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడంతో రైల్వే మంత్రి సూచనల మేరకు రైల్వే ఉన్నత అధికారులు ఈనెల 23వ తేదీ నుంచి రైలు నిలుపుదల చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో ఈ ప్రాంత ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ వెదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాఫ్ హాజరు రికార్డును పరిశీలించి ఫార్మసీ విభాగంలోని మందులను పరిశీలించారు. సూపర్వైజర్ స్టాఫ్ కు పలు సూచనలు సల హాలు ఇచ్చారు. వెదుళ్ళపల్లి సచివాలయ పరిధిలోని అంగ న్వాడి సెంటర్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న యు ఐ పి సెక్షన్ ను పరిశీలించి అక్కడ రికార్డ్స్ ను ,ఆశా యాప్ ను ,స్కూల్ హెల్త్ కార్డు లు పరిశీలించి అంగన్వాడి కేంద్రం లో ప్రతి బిడ్డ ను స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశం చారు. ఆ గ్రామంలో సందర్శించి గర్భవతులను బాలింత లను కలిసి వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారికి లభించు సేవలను గురించి, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ ఉండడం వల్ల కలుగు ఉపయోగాలు గురించి, తాత్కాలిక పద్ధతులు గూర్చి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ వైష్ణవి, డిప్యూటీ డెమో బి .మరియమ్మ, హెచ్ ఇ పరమేశ్వరి సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశలు, ,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# గణితశాస్త్రాన్ని ఇష్టంగా నేర్చుకుంటే ఎంతో సులువు



నగరం, మేజర్‌న్యూస్ : గణిత శాస్త్రం అర్ధం కాకుండా మరే శాస్త్రం అర్ధంకాదని, గణిత శాస్త్రాన్ని ఇష్టంగా నేర్చుకుంటే ఎంతో సులువుగా అర్ధమవుతుందని మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బదరీనారాయణ అన్నారు. శనివారం జాతీయ గణితశాస్త్ర (శ్రీనివాస రామానుజన్) దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి బదరీనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన రామానుజన్ గణితంపట్ల మక్కువతో ఎన్నో పరిశోధనలు చేసి 3900 ఫలితాలు రాబట్టారన్నారు. తొలుత శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. గణిత ఉపాధ్యాయులు కె. లక్ష్మణరావు, పి. రాఘవయ్యలను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సుబ్బారావు, అధ్యాపకులు అనురాధ, నెహ్రూ, సుదర్శన్, రమేష్, భాస్కరరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న సినీ స్టంట్ మాస్టర్ కింగ్ సాల్మన్

చీరాల, మేజర్‌న్యూస్ :తెలుగు సినీ స్టంట్ మాస్టర్ కింగ్ సాల్మన్ దాతృత్వాన్ని చాటారు. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో పురిటి గడ్డ బాపట్ల జిల్లా చీరాల మండలంలోని తోటవారి పాలెం గ్రామానికి సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం తోటవారిపాలెంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కింగ్ సాల్మన్ మాట్లాడుతూ...20 ఏళ్ల కిందట నెలకొల్పిన కింగ్ సాల్మన్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక క్రిస్మస్ పండుగ సందర్భంగా



గ్రామంలోని పేదలకు అన్నదానాలు, బియ్యం, నిత్యవసరాలు, ఆర్థిక సహాయాన్ని అందజేసి సేవా హృదయంతో ముందడుగు వేస్తున్నామన్నారు. బాహుబలి-2, దేవర, కల్కి ఇతర అనేక సినిమాలలో ఉత్తమ స్టంట్ మాస్టర్‌గా జాతీయ అవార్డులు అందుకున్నారు.మాస్టర్ కింగ్ సాల్మన్ భవిష్యత్తులో కూడా తోటవారిపాలెం గ్రామానికి నిత్య అన్నదానం కార్యక్రమం చేపడతానన్నారు.ఏడాది 20 వేల మందికి అన్నదానం, గ్రామంలోని పేదవారందరికీ నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటవారిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుధాలక్ష్మికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 4వ వార్డ్ ప్రెసిడెంట్ పరిశా రమేష్ గౌడ్ సతీమణి వెంకట సుధాలక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు.

## జోగి వారి వివాహ వేడుకలలో ఎంపీటీసీ తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మూర్తి రక్షణ నగర్ లో జరిగిన సచివాలయం ఉద్యోగి జోగి సుదర్శన్, లావణ్య ల వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు.

## ప్రయాణీకుల కష్టాలు తీరనున్నాయి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: డెల్టా రైలు వేమూరులో నిలుపుదల చేయటం వల్ల వేమూరు, కొల్లూరు మండల పరిసర గ్రామాల ప్రజల కష్టాలు తీరుతాయని వేమూరు లో రైలు దిగి త్వరితగతిన గమ్యస్థానాలకు చేరుకుంటార న్నారు.తమ విన్నపాలను గుర్తించి డెల్టా రైలు నిలుపుదల కు కృషి చేసిన ఎంపీ కృష్ణప్రసాద్ కు రైల్వే ప్రయాణికుల సంఘ సభ్యులు తటవర్తి సాంబశివరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉన్నతస్థాయికి చేరేందుకు విద్యే కారణం



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పూడివాడ శ్రీ అచ్యుత ప్రాథమికోన్నత పాఠశాలలో గూడపాటి గోపాలకృష్ణ ఫౌండేషన్ వారు నగరం, చెరుకుపల్లి మండలాల్లోని వివిధ పాఠశాలల్లో 5,6 తరగతులు చదువుతున్న విద్యార్థులకు శనివారం నాలెడ్జి అసెస్మెంట్ పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. ఫౌండేషన్ డైరెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఎంతో ముఖ్యమని, పాఠశాల స్థాయి నుంచే విలువలతో కూడిన విద్య నభ్యసించి సునాయాసంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యల్లాప్రగడ శ్యామసుందరం, ప్రధానోపాధ్యా యు రాలు జ్యోత్స్న, ఉపాధ్యాయులు గాయత్రి, వీర్లంకమ్మ, ఫౌండేషన్ సభ్యులు రీతిక, కృష్ణబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వేలాది ఎకరాలు కొట్టేసిన వైకాపా ముఠా



మొదటి పేజీ తరువాయి భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ, భూ సమస్యలపైనే వస్తున్నాయని, ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. అన్ని శాఖల అధికారులను రెవెన్యూ సదస్సుల వద్ద అందుబాటులో వుంచి తక్షణం పరిష్కరించదగిన అర్జీలను పరిష్కరిస్తూ, తక్షణం పరిష్కారం చూపలేనివి నిర్దిష్ట గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార సత్వంగా వచ్చిన భూహక్కు సంబంధిత వార సులకు అందించడమే లక్ష్యమన్నారు. అవసరమైతే ఈ సదస్సుల నిర్వహణ గడువును పొడిగించ డానికి కూడా తమ ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. రెవెన్యూ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.సి.ఎల్.ఏ. జనవరి మొదటి వారంలో మన జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో పర్యటిస్తా రని తెలిపారు. పొదిలి మండలంలో 9400 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేస్తే వాటిలో 706 ఎకరాలలో అక్రమాలు జరిగాయని చెప్పారు. తమపై కుటుంబాలు ఆధారపడిన విషయాన్ని గుర్తెరిగి అధికారులు అక్రమాలకు ఆస్కారం లేకుండా పనిచేయాలని సూచించారు. వేణు గోపాలస్వామి భూముల వల్ల సర్వే నెం.251 లోని ప్రజల భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నందున రిజిస్ట్రేషన్ చేయలేని సమస్య తలెత్తిందని, దీని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్యాక్రాంతమైన ఆరామ క్షేత్రం విషయంలో సర్వే చేసి బీసీలకు అప్ప గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పొదిలిలోని పృథులగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి భూముల్లో గోశాల నిర్మిస్తే అభ్యంతరం లేదని, ఇతర నిర్మాణాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భూములు అన్యాక్రాంతం కాకుండా దేవాలయానికి ఆదాయం వచ్చేలా కల్యాణ మండపం వంటి నిర్మాణాలు చేపట్టడాన్ని పరిశీలిస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ దిశగా అన్ని జిల్లాల అధికారులతో ఉప ముఖ్య మంత్రి కె.పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో జన్మభూమి ద్వారా ప్రజల వద్దకే పరిపాలన తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు తాజాగా రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతోనే అధికారులను ప్రజల వద్దకు చేర్చి రెవెన్యూ సదస్సులు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పొదిలి - మర్రిపూడి రోడ్డును 2018లో తమ ప్రభుత్వం మంజూరు చేయించామని, అనంతరం ప్రభుత్వం మారిందని, మళ్లీ తామె అదే కాంట్రాక్టరుతో మొదలు పెడుతున్నామని చెప్పారు. వచ్చే నెలలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. సదస్సులో కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మానాయక్, తహశీల్దార్ నరసింహారావు, ఎంపిడిఓ జగదీష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైలవరం పులికొండ గ్రామాలలో మిరప పంటల పరిశీలన

## రైతులకు మిరప పంటలో యాజమాన్య పద్ధతులు తెలిపే పాంప్లెట్లు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మైలవరం మరియు పులికొండ గ్రామాల్లో మిరప తోటలను ఉద్యాన శాఖ అధికారి డి సంధ్య పరిశీలించారు. తోటలలో కొమ్మ ఎండు తెగులు కుచ్చు తెగులు మరియు పూతరాలడం గమనించారు. కొమ్మ ఎండు తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్న తోటలు మొదట తెగులు వచ్చిన కొమ్మలన్నిటిని పూర్తిగా తీసేయాలి. ఆ తర్వాత నేటివో గాని అమిస్టర్ గాని లేదా క్యాబ్రియో టాప్ 2 -3 గ్రామ్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. రైతులు భాస్వరం ఎక్కువ ఉండే ఎరువులని పూర్తిగా ఆపేయాలి. అలాగే ఒక పురుగు మందు కొట్టిన తర్వాత మ్యాక్స్ నాలుగు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలి. రైతులు పురుగు మందులు స్ప్రే చేసేటప్పుడు ఒక మందుకి ఇంకో మందుకి మధ్యలో ఒక ఐదు రోజులు సమయాన్ని ఇవ్వాలి. లేకపోతే మొక్కలు తట్టుకోలేక తెగుళ్లు ఎక్కువై చనిపోతున్నాయి. అలాగే పూత రాలేదని నివారించడానికి ప్లాన్ ఆఫ్ ఫిక్స్ వన్ ఎం ఎల్ నా 4.5 లీటర్ నేటి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అలాగే బోరాన్ రెండు గ్రాములు మరియు 13 :0 :45 10 గ్రాములు లీటర్ నీటి కలిపి వారం వ్యవధిలో రెండు ముంచి మూడుసార్లు పిచికారి చేసుకోవాలి. అలాగే రైతులకు మిరప యాజమాన్య పద్ధతులకు సూచనలు ఇచ్చే పాంప్లెట్ ఇవ్వడం జరిగింది.

# విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్ర ప్రమాణ స్వీకారానికి తరలిరండి

పంగులూరు, మేజర్ న్యూస్: సింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఉదయం9 గంటలకు నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులంతా వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పూసపాటి సాంబశివరావు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జె పంగులూరు మండలం నుంచి సింగరకొండ అన్నదాన సత్రం కోశాధికారిగా మొట్టమొదటిసారిగా ఎన్నికైన పూసపాటి సాంబశివరావు , ఉపాధ్యక్షులుగా మచ్చా వెంకటేశ్వర్లు , ఉప కోశాధికారిగా కోళ్ళపూడి సురేష్ బాబు , కార్యదర్శిగా మచ్చా రాజేష్ ను మొదలగు వారిని తీసుకోవడం జరిగిందని తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు సంఘీయులు అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమానికి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము అధ్యక్షులుగా దంతనాల కనకరత్నా చారి ప్రధాన కార్యదర్శిగా చింతలపూడి వీరయ్య గారిని నియామకం జరిగిందని, ప్రమాణ స్వీకారానికి అత్యధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు.




# అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కనిగిరి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల అవమానకర పద్ధతిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు డిమాండ్ చేశారు. కనిగిరి పట్టణంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజలందరూ అత్యంత గౌరవంగా పిలవబడే వ్యక్తి, ప్రపంచ మేధావి అంబేద్కర్ పట్ల మత ఉన్మాద వైఖరిని ప్రదర్శిస్తూ అమిత్ షా మాట్లాడడం అత్యంత హేయమన్నారు. పార్లమెంట్ స్థాయిలో అత్యున్నత గౌరవమైన స్థాయిలో ఉండి రాజ్యాంగాన్ని చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారి పట్ల కేంద్ర హోంశాఖ బాధ్యత పరంగా చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ స్థాయిలో మతతత్వాన్ని నెత్తికెక్కించుకొని తన మనుధర్మ శాస్త్ర సాంప్రదాయ పద్ధతిని పార్లమెంటులో అవలంబించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఉద్యమాలు చేసి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్కే బషీర్, శాంతి కుమారి, ప్రసన్న, ఏడుకొండలు, యు.పిచ్చయ్య, నరేంద్ర, రమణమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో గణితదినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత ప్లస్ కళాశాలలో శనివారం ముందస్తు జాతీయ గణిత దినోత్సవం వేడుకలను ప్రధానోపాధ్యాయుడు యన్.తిరుపతయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గణితశాస్త్రంలో శ్రీనివాసరామానుజన్ చేసిన ఆవిష్కరణలు అదేవిధంగా అంకెల ఉపయోగం ఇతర గణిత సంభదిత వివరాలను అర్థమయ్యే విధంగా రూపొందించినట్లు విద్యార్థులు శ్రీనివాసరామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ సేవా కార్యక్రమం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సిఐ హజరత్తయ్య సూచించారు. శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిసరాలలో స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పోలీస్ అధికారికి ఉందని అన్నారు. సర్కిల్ కార్యాలయ పరిసరాలలోని చెత్త చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.మహేంద్ర, జరుగుమల్లి ఎస్సై నాగమల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

నున్న కరుణ అను నేను తెలియ జేయునది ఏమనగా బ్యాంకులోన్ పనిమీద తేది. 18-12-2024న ఒంగోలు టౌన్, పి.డి.సి.సి. బ్యాంక్ ప్రక్కన జిరాక్స్ షాపులో ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ తీయించి అక్కడి నుండి ద్విచక్రవాహనంపై మునిసిపల్ ఆఫీసుకు వెళ్తుండగా ఒరిజినల్ దస్తావేజు నెం. 8238/2003 రు (నెల్లూరు ఆర్.ఓ) పున్నకవర్ దారిలో పోయినది. కావున ఎవరికైనను దొరికిన ఎడల సెల్: 9246435505 కి ఫోన్‌చేసి ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

# పేదవాడి సొంతింటి కల సాకారం దిశగా అడుగులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో పేద వాడి సొంతింటి కల సాకారం దిశగా అడుగులు ముందుకు సాగుతుందన్నారు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశమై బి ఎల్ సి స్కీమ్ గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సొంత స్థలం ఉండి గృహ నిర్మాణ సంస్థ నుండి గృహనిర్మాణం మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించి సొంత స్థలం ఉండి గృహము నిర్మాణం చేసుకోవాలి అనుకున్న వారికి బి.ఎల్.సి స్కీం కింద మొత్తం 300 ఇళ్ళు మంజూరు చేయగా ఒక్కొక్క ఇంటికి 2.5 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం లోనే పేద వాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి హౌసింగ్ వై.వెంకటేశ్వర్లు, డి.ఈ హౌసింగ్ బాపట్ల కట్టా శ్రీనివాస్, ఎ.ఈ హౌసింగ్ బాపట్ల జి.వి. ఎస్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం



రేపల్లే మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పంతాని మురళీధరరావు అభినందన సభలో అనగాని మాట్లాడుతూ పార్టీ అందించిన పదవులకు వన్నె తెచ్చే విధంగా పనిచేస్తూ ప్రతి రైతుకు సాగునీరు అందించే విధంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్రంలో మంచి పేరు తెచ్చుకున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచనలతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం పంతాన్ని మురళీధర్ ను నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పూషాడపు కుమారస్వామి, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు,కేసన రామకృష్ణ, రాష్ట్ర అగ్రికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్, జీవీ నాగేశ్వరరావు, గుర్రం మురహరి రావు, ధనుంజయరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, టీడీపీ జనసేన బీజేపీ పార్టీ ల నాయకులు కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ఇరువైపులా అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా ఆక్రమించడంపై సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇష్టానుసారంగా ఆక్రమించిన వారిపై సోమవారం లోపు అన్ని షాపు యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ రోడ్డుపైకి ఆయా షాపు యజమానులు ఇతరులు ఇష్టానుసారంగా ఆక్రమించిన వాటిని అధికారులు పరిశీలించడం జరిగింది. బస్టాండ్ నుండి కంభం పట్టణంలోకి పోయే వైపు బస్టాండ్ ఆక్రమణలు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో వ్యాపారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. క్రిస్టమస్ జనవరి పండగ అనంతరం తీస్తే బాగుండని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఏం చేస్తారో వేచి చూద్దాం. సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్ కిరణ్, రెవెన్యూ సిబ్బంది ఎస్సై నరసింహ రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్ నిర్వహించిన చైల్డ్ రైట్స్ కమిషన్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా చైల్డ్ రైట్స్ కమిషన్ మేంబర్ బి .పద్మావతి జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు బాపట్ల జిల్లా విద్యాశాఖాదికారి, అడిషనల్ ప్రాజెక్టు కొ ఆర్డినేటర్ సమగ్ర శిక్ష బాపట్ల, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాదికారి, ఉప విద్యాశాఖాదికారులు, మండల విద్యాశాఖధికారులు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్కూల్స్ నిర్వహణకు చైల్డ్ రైట్స్ కమిషన్ నెంబర్ పద్మావతి తెలిపిన నిబంధనలో ఇలా ఉన్నాయి.

ఎన్ ఓ సి తప్పకుండా ఉండాలి, ఫీజు స్ట్రక్చర్ నోటీస్ బోర్డ్ పై డిస్ప్లే చేయాలి, క్వాలిఫై స్టాఫ్ మాత్రమే తీసుకోవాలి. డ్రైవర్స్ కి ఫిట్నెస్ సర్టిఫికేట్ లైసెన్స్ ఉండాలి. వయసు 60 సంవత్సరాలు దాటరాదు. ఒక క్లాస్ కి 40 మంది మాత్రమే ఉండవలెను. ప్రతి విద్యార్థికి హెల్త్ కార్డు ఇష్యూ చేయాలి. 12(1 )సి ప్రకారం ప్రతి ప్రవేట్ పాఠశాలలో 25% విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వవలెను. ఫైర్ ఎన్ ఓ సి, ఎస్ టి పి ఉండాలి. ప్లేగ్రౌండ్ తప్పకుండా ఉండాలి. సాయంత్రం ఐదు గంటల తర్వాత కాలేజీ రన్ చేయవద్దు .కార్పోరల్ పనిష్మెంట్ ఇవ్వరాదు. కాలేజీలో క్యాంటీన్ పెట్టడం గానీ రెస్ట్రిక్టేడ్ ఫుడ్ అమ్మడం గాని చేయకూడదు. శానిటేషన్ వర్కర్స్ ని సచివాలయం నుంచి సప్లై చేస్తారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రతినెలా జరగాలి. రికార్డ్ మైంటైన్ చేయాలి. యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉండాలి. వారి చేయి దాటిన ర్యాగింగ్ ఇష్యూస్ ఉంటే కమిషన్ తెలపాలి.వాళ్లు పెట్రోలింగ్ ప్రొవైడ్ చేస్తారు. కంప్లైంట్ బాక్స్ తప్పకుండా ఉండాలి.రికార్డు మైంటైన్ చేయాలి. దాని తాళాలు మండల విద్యాశాఖధికారులు కి మహిళా పోలీస్ దగ్గర ఉండాలి. కమిటీ 1 ప్రధానోపాధ్యాయులు 2.సీనియర్ టీచర్ 3.గ్రామ పెద్ద ఆర్ కౌన్సిలర్ 4.పేరెంట్ కమిటీ మెంబర్ 5. మహిళా పోలీస్ 6 .సీనియర్ స్టూడెంట్ ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయాలి. ప్రతి క్లాస్ కి ఫ్రెండ్ టీచర్ ఉండాలి. క్లబ్ నిర్వహించే సమయంలో మండల విద్యాశాఖధికారులు, మహిళా పోలీసుల ఆహ్వానించాలి. మండల విద్యాశాఖధికారులు పరిధిలో ఎన్ని విద్యాసంస్థలు ఉన్నవి ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయా లేదా అనేది గమనించవలెను.

# వరల్డ్ మెడిటేషన్ డేలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ మెడిటేషన్ డే శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ఆయన మాట్లాడుతూ ధ్యానం ఆవశ్యకతను గుర్తించి ఐక్య రాజ్య సమితి లో వరల్డ్ మెడిటేషన్ డే డిసెంబరు 21న జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ధ్యానం ద్వారా మన మైండ్ కు వచ్చే బలం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. మెడిటేషన్ సెంటర్ ఇంచార్జ్ మానం మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆందోళన నుండి బయటపడవేసే సంకల్పమే ధ్యానం అని తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయుట వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ఒత్తిడి నుండి బయటపడగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఐ. హరిత, మురళి, దివ్య దర్శన్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఏపి ఎం అంజిబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య రావడం జరిగింది. మొదట ప్రార్థన, తదుపరి క్రిస్మస్ వేడుకలలో భాగంగా తహసిల్దార్ ఈ పార్వతి మాట్లాడుతూ అందరికీ సెమీ క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, ముందస్తుగా క్రిస్మస్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ క్రీస్తు ప్రజాసేవ కోసమే ప్రాణాలు అర్పించాడని, దైవాజ్ఞతో నేను కూడా అహర్నిశలు శ్రమించి నియోజకవర్గం ప్రజాసేవ చేస్తూ, మీ ఆదరణ పొందుతానని రాష్ట్రంలో చీరాల అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని తెలుపుతూ, అందుకు మీ సహకారం కూడా కావాలని సూచించారు. తదుపరి కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పాలపర్తి పార్వతి, ఏటీఎం అంజిబాబు, ఏసి సుబ్బారావు, సిసిలు చిన్నారావు, విజయలక్ష్మి, అనురాధ, అకౌంటెంట్ కమలామని అన్ని గ్రామ సంఘాల విఓఏలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పర్యాటక చైర్మన్ నూకసాని, ఎమ్మెల్యే ఉగ్ర పర్యటన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో అదేవిధంగా మండలంలోని సి.నాగులవరం గ్రామంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలకేంద్రమైన సిఎస్ పురం పంచాయతీలో ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకంగా మంజూరు చేయించిన మూడుకోట్ల రూపాయల నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారులు ప్రారంభిస్తారని అన్నారు. అదేవిధంగా మండలంలోని సి.నాగులవరం గ్రామంలో జి.వి.ఆర్ ట్రస్టు సహకారంతో నిర్మించిన ప్రభుత్వ బాలురవసతి గృహాన్ని నూకసాని,ఉగ్ర ప్రారంభిస్తారని కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతున్నట్లు కావున మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య,బొబ్బూరి రమేష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైజ్‌లో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో 21 డిసెంబర్ తేదీన ప్రపంచ ధ్యానదినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మెన్ శిద్దా వెంకటేశ్వరరావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన శిక్షకుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పతంజలి యోగాపీఠ్ అధ్యక్షులు యోగాచార్య బాలసుబ్రమణ్యం గంధవల్ల పతంజలి యోగ పీట్ జిల్లా అధ్యక్షులు బోయపాటి రవి, వారి బృందం కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు మెడిటేషన్ ప్రాముఖ్యత, ఉపయోగాలు పాటించవలసిన నియమాలు లాంటి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు అని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏవి భాస్కర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏవి భాస్కర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, కో ఆర్డినేటర్ ఏ. వెంకట్రావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కంభంలో దొంగలు బాబోయ్ దొంగలు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. నిన్న పట్టపగలే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మసీద్ ఆవరణలో ఉన్న ద్విచక్ర వాహనం చోరీ ఘటన మరువక ముందే తాజాగా పట్టణంలో మరో దొంగతనం జరిగింది. పట్టణంలోని అంకాలమ్మ తిప్ప సమీపంలో గంజి చిన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని నిన్న మార్కాపురంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి ఇవాళ ఉదయం కంభం కు వచ్చాడు. ఇంట్లో ఎవరు లేని సమయాన్ని చూసి ఇంటిలోకి ప్రవేశించిన దొంగలు ఇంటిలోని బీరువాను పగలగొట్టి అందులో ఉన్న లక్షన్నర నగదు, రెండు వెండి గిన్నెలు అపహరించి తీసుకొనివెళ్లారు. తలుపులు తెరిచి ఉండడంతో ఇంట్లో దొంగలు పడ్డారని గ్రహించిన ఇంటి యజమాని గంజి చిన్న వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్‌ని రంగంలోకి దింపి వేలిముద్రలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు జరగడంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ పెంచి దొంగతనాలను అరికట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ విధుల్లో అలసత్వం వీడాలి






గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

పట్టణంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

టంగుటూరు, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా టంగుటూరు మండలం కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి, పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ టంగుటూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం రోడ్డు, అనంతరం రైల్వేగేట్ రోడ్డు, తరువాత అంబేద్కర్ నగర్‌లలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన కూడళ్లల్లో చెత్త తొట్టెలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు చంద్రబాబునాయుడు చేయూత

### మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చుచేసిన పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చేయూతనిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు తూర్పు నాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ తన అవినీతి, అసమర్థ పాలనతో రాష్టాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా మార్క్‌తో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు. కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోలేని పేదలకు సైతం సీఎం.ఆర్. ఎఫ్ తో అండగా నిలుస్తున్నారని మంత్రి అన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు సత్వర పరిష్కారం ఎమ్మెల్యే కందుల

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనిరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించటం జరుగుతుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం తహసిల్దార్ ఎ.సురేష్ అధ్యక్షతన సిద్దవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అపరిష్కృత భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఏ గ్రామంలో చూసిన భూ సమస్యలే ఉత్పన్నమవుతున్నాయని, దీంతో వ్యయం, సమయం వృధా అవుతుందన్నారు. అధికారులే మీ గ్రామాలకు వచ్చి మీ సమస్యలను సదస్సులలోనే పరిష్కరించడం జరుగు తుందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ దురాగతాల వల్ల భూ సమస్యలు ఎక్కువయ్యాయని, గ్రామాలలో భూ వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో డి ఈశ్వరమ్మ,ఆర్ ఐ మహాదేవరెడ్డి, మండల సర్వేయర్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు,



వీఆర్వోలు,మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు.పొదిలి మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కిలారి బొంతయ్య, వల్లూరి బ్రహ్మయ్య, కుందూరు కాశిరెడ్డి, జవ్వాజి బాషాపతి నాయుడు, భీమాంజనేయరెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

## మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి ఎమ్మెల్యే పూజలు



కనిగిరి, మేజర్ న్యూస్: మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నర సింహా రెడ్డి శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ధూళిపాళ్ల వీరభద్రరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్, దూళిపాళ్ళ వివేకానంద తదితరులు ఉన్నారు.

## ఒత్తిడి నుంచి విముక్తి కోసం ధ్యానం ఎంతో అవసరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో పోలీస్ సిబ్బందితో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిరోజు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ అధికఒత్తిడిని గురవుతు న్నారని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని, ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యమన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.





## రాళ్లపాడు, విఆర్‌కోట సప్లయి ఛానల్ సాగునీటి సంఘాలను కైవసం చేసుకున్న టిడిపి

కందుకూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని రాళ్లపాడు ప్రాజెక్టు, విఆర్‌కోట సప్లెయ్ ఛానల్ సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో రాళ్లపాడు ప్రాజెక్టు అద్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాళ్లపాడు ప్రాజెక్టు చైర్మన్ గా లింగసముద్రం మండలం చినపవని గ్రామానికి చెందిన ఏలూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నరాల మాలకొండ రెడ్డిని టిసి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కందుకూరు ఎంపీడీవో కార్యాలయంలో కావలి రెవెన్యూ డివిజన్ అధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో విఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నిక జరిగింది. వి ఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్షునిగా ఆనందపురం గ్రామానికి చెందిన తల్లపనేని రవీంద్ర, ఉపాధ్యక్షునిగా మోపాడు గ్రామానికి చెందిన తోకల మాల్యాద్రి ని టిసి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడారు. రాళ్లపాడు ప్రాజెక్ట్, విఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా తమకు అవకాశం కల్పించినందుకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఎన్నికైనవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కంద్రా మాల్యాద్రి, సోంపల్లి మనోహర్, పువ్వాడి వేణు, వంకాయలపాటి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



## పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలని మంత్రి స్వామికి వినతి

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి మండల రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ, గ్రామ, వార్డు, సచివాలయ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పొదిలి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని, బైపాస్ రోడ్డు నిర్మించాలని, అలాగే పొదిలి, టంగుటూరు సింగిల్ రోడ్డును డబల్ మార్చాలని కోరుతూ విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ విన్నివించుకున్నారు. దానికి మంత్రి స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని, సంక్రాతి నుంచి పనులు ప్రారంభిస్తున్నట్లు సభాముఖంగా తెలియజేశారు. దీనివలన వలన నెల్లూరు వెళ్ల ప్రయాణికులకు సమయము ఖర్చు తగ్గుతుందని ఆమె వినతిపత్రంలో తెలియజేశారు.

## ఎమ్మెల్యే గల్లా మాధవిని సన్మానించిన ఆరెకొండ హరిప్రసాద్

పాముూరు, మేజర్‌న్యూస్: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే గల్లా మాధవిని ప్రకాశం జిల్లా రజక సాధికార సమితి జిల్లా కన్వీనర్ ఆరెకొండ హరిప్రసాద్ సన్మానించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం విజయవాడలో శనివారం జరిగిన రజక కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రపు శాల రామకృష్ణ ఎంపికైన శుభ సందర్భంగా జరిగిన రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎమ్మెల్సీ దువారపు రామారావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రపుశాల రామకృష్ణలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.



## స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్. శ్రీనివాసరెడ్డి గారు శ్రీనివాస రామానుజన్ గారికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.తరువాత పాఠశాల ప్రిన్సిపాల్ %జు%. శ్రీనివాస రెడ్డి గారు శ్రీనివాస రామానుజన్ గురించి గణితం యొక్క ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించడం జరిగింది. జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థులు గణిత నమూనాలను రూపొందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి సిహెచ్ ప్రవీణ్ కుమార్ వై వెంకట్ లక్ష్మి, రిహానా, కమ్మూరు నిసా,పర్వీన్ సువర్ణ, రేఖ,అంజలి, రమాదేవి మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ స్టాఫ్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ భవన్ నందు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీస్తు మార్గం అనుసరణీయమని సహోదరుల మధ్య ఐక్యత కలిగి ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరు జాలీ కరుణ, దయ,ప్రేమ కలిగి ఉండాలని,క్రీస్తు మార్గంలోని ప్రశాంతతను కొనియాడారు.అనంతరం క్రిస్మస్ కేకు ని కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముండ్లమూరులో భూప్రకంపనలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో శనివారం భూప్రకంపణలు చోటు చేసుకున్నాయి. ఉదయం 10.35 గంటలకు ప్రకాంపణలు వచ్చాయి. సుమారు రెండు సెకనులు పాటు భూమి కంపించింది. పెద్ద శబ్దం రాగ ప్రజలు భయ భ్రాంతులకు గురి అయ్యారు. ఇళ్లలోని ప్రజలు బయటకు పరుగులు తీశారు. ముండ్లమూరులో హై స్కూల్ విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. ఇళ్లలోని సామాను కింద పడిపోయింది. పోలవరం, శంకరాపురం, వేంపాడు, ముండ్లమూరు, పసుపు గల్లు, ఊళ్ళగల్లు గ్రామాలలో భూప్రకంపణలు చోటు చేసుకున్నాయి.

## వాతావరణంలో మార్పులను బట్టి పంటలను కాపాడుకోవాలి




దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,వాతావరణం లో వస్తున్న మార్పులను బట్టి పంటలలో యాజమాన్యం చేపట్టాలని దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యా రాణి అన్నారు. కె.వి.కెలో శనివారం శిక్షణ, సందర్శనలో యాజమాన్యం, పోషక సమస్యలపై అవగాహనా కల్పించారు. ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి రామ్ మోహన్, కె.వి.కె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రమేష్ , ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ వర ప్రసాద్ మాట్లాడుతూ కంది, మినుము, మొక్క జొన్న, మిరప చేపట్టవలసిన, నివారణ చర్యలు గురించి వివరించారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏసుక్రీస్తు బోధనలు చెప్పడానికి ప్రముఖ పాస్టర్ ఆశీర్వాదం దేవుడి గురించి తెలియపరిచారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా డిసెం బర్ 25న క్రిస్మస్ పండగ జరుపుకుంటారు. క్రైస్తవ్యం మతం కాదు మార్గము నేనే మార్గము సత్యము జీవమని ఏసుక్రీస్తు సెలవిచ్చారు అని ఆయన అన్నారు. జడ్పిటిసి వెంకటరెడ్డి ప్రతి ఒక్కరికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు కైపు రామకోటిరెడ్డి, యువ నాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకా రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్య దర్శి గొల్లపూడి వేణు బాబు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ క్లీన్‌తో గ్రామాలు పరిశుభ్రం



కొమరోలు, మేజర్‌న్యూస్: విజిబుల్ క్లీన్‌తో గ్రామాలన్నీ పరిశుభ్రంగా తయారవుతాయని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి శనివారం ఏర్పాటు చేసిన క్లీన్ ప్రకాశం గ్రీన్ ప్రకాశం కార్యక్రమంలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారాన్ని విజిబుల్ క్లీన్ విలేజెస్‌గా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకు అనుకూలంగా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలోని చెత్త వేసే ప్రదేశా లన్నిటిని శుభ్రపరచడం, అక్కడి నుంచి చెత్తను తీసుకువెళ్లి డంపింగ్ యార్డ్‌కు చేర్చటం, అలాగే కార్యాలయాలు కార్యాలయ పరిసర ప్రాంతాలు అన్నిటిని శుభ్రపరిచి, చూడటానికి శుభ్రంగా ఉండేలా తయారుచేసి చెత్త దిబ్బలను చెత్తను తొలగించటం, హెచ్చరిక బోర్డులను ఏర్పా టు చేయటం, అలాగే నెల ట్యాంకుల వద్ద పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ కార్యక్రమాలను ఏర్పాటుచేసి ప్రతి నెల మూడో శనివారం నాడు అన్ని కార్యాలయాలు, అన్ని పంచాయతీలలోని పరిసర ప్రాంతాలలో ఎక్కడ చేత కనిపించకుండా క్లీన్ ప్రకాశం గ్రీన్ ప్రకాశాన్ని విజయవంతం చేస్తామని తెలియజేయడం జరిగింది. స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞను ఆయా కార్యాలయాల వద్ద చేపించడం జరిగింది. కార్యక్రమంలో ఈఓఆర్డి బ్రహ్మయ్య, ఆర్డబ్ల్యూ యస్ ఎఇ శ్రీనివాసులు, స్వచ్ఛభారత్ ఎంఆర్సి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ మార్కాపురం నందు గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం అయిన మాథ్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పాఠశాలలో టాలెంట్ టెస్ట్ క్విజ్, మ్యాచ్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.పెద్ద పుల్లయ్య మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించిన మ్యాచ్ ఎగ్జిబిషన్ న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన ఉత్తేజమైన సందేహాలను విద్యార్థులకు అందించారు. ఎం.పెద్ద పుల్లయ్య, పాఠశాల వైస్ ప్రెసిడెంట్ పి.పవన్ కుమార్ మాట్లాడుతూ గణితంలో ప్రావీణ్యం సాధించడం ద్వారా అన్ని శాస్త్రాలలో ప్రావీణ సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ మరి క్విజ్, మ్యాచ్ ఎగ్జిబిషన్లో మంచి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. చివరగా విద్యార్థులందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మాథ్స్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# మోపాడు రిజర్వాయర్ అభివృద్ధికి కృషి



పామూరు, మేజర్ న్యూస్ : మోపాడు రిజర్వాయర్ ను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని మోపాడు రిజర్వాయర్ నూతన సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు అన్నారు. శనివారం మండలంలోని మోపాడు రిజర్వాయర్ బంగ్లా వద్ద జరిగిన రిజర్వాయర్ ఎన్నికలలో చైర్మన్ గా చుంచు కొండయ్య, రిజర్వాయర్ వైస్ ఛైర్మన్ గా మోరుబోయిన నరసింహారావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మండలాల రైతుల భూములను రిజర్వాయర్ సస్యశ్యామలం చేస్తుందని రిజర్వాయర్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసి రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. సొంత ప్రయోజనాల కంటే మోపాడు రిజర్వాయర్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.తమకు ఈ పదవి రావడానికి సహకరించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు అన్ని పండుగల విశిష్టతను తెలుసుకోవాలి





రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులు అన్ని పండుగలు విశిష్టతను తెలుసుకొని మత సామరస్యాన్ని కాపాడాలని చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కుర్ర అవర్ణ అన్నారు. శనివారం క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అవర్ణ మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులు అన్ని రకాల పండుగల విశిష్టత తెలుసుకోవాలని ఇది భారతీయ సంస్కృతిలోని భిన్నత్వంలోని ఏకత్వాన్ని ఆచరించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లలలో ఆసక్తి, సృజనాత్మకత, వంటి లక్షణాలు అలవడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు పుట్టుకకు సంబంధించిన నాటక ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది ఒక ఉపాధ్యాయుని శాంతా క్లాస్ వేషధారణలో విద్యార్థులకు బహుమతులు అందచేశారు. రకరకాల పాటలతో అలరించారు. విద్యార్థినీ, విద్యార్థులందరూ ఆనందోత్సాహలతో కోలాహలంగా జరుపుకున్నారు.

## వృద్ధుల ఆశ్రమంలో సెమీ క్రిస్మస్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: సర్వజన వెల్ఫేర్, సర్వీస్ సొసైటీ లో వృద్ధుల ఆశ్రమం నందు( మూర్తి రక్షణ నగర్ ) సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా శనివారము నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు కర్నల్ అబ్రహం ప్రసంగిస్తూ క్రీస్తు జన్మ సందేశాన్ని అందజేశారు. ప్రభువు లోక కళ్యాణం కొరకు తన కుమారుడైన ఏసుక్రీస్తును పసి బాలుడుగా జన్మింప చేయుట క్రిస్మస్. అనంతర వృద్ధ స్త్రీలకు చీరలు, దుప్పట్లు, టవల్స్, పురుషులకు చొక్కాలు, పంచలు,దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో అతిథులుగా జాన్ విలియం, కిరణవల్లి, డాక్టర్ సంతోష్ కుమార్, ఐజాక్, యూనిఫ్ విలియం తదితరులు పాల్గొన్నారు.

## మోపాడు రిజర్వాయర్ నూతన కమిటీకి సన్మానం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు రిజర్వాయర్ ఎన్నికలలో నూతన సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు లను తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు సన్మానించారు. శనివారం మోపాడు బంగ్లా వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, గుంటుపల్లి దశరధ రాములు, మార్నేని రామకృష్ణ,యిర్రి కోటిరెడ్డి, తడికమల్ల సుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, మన్నం రమణయ్య, మోరు బోయిన గిడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్ల వైద్యశిబిరం



చీరాల, మేజర్‌న్యూస్: తెల్ల కార్డు ఉన్నవారికి ఉచితంగా ఇఎన్‌టి ఆపరేషన్లు చేయబడును. ఈ నెల 22వ తారీకు ఆదివారం చీరాలలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం నిర్వహించబడును ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ వేము పాల్గొనదరు. ముక్కు చెవి గొంతు సమస్యలతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవలసిందిగా తెలుపుతున్నాము. ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ ప్రతి ఆదివారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అందుబాటులో ఉంటారన్నారు. డాక్టర్ తాడివలస దేవరాజు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ చీరాల, ఉచిత చెవి ముక్కు గొంతు ఆపరేషన్ల వైద్య శిబిరం వివరాలకు 789 789 0737ను సంప్రదించాలన్నారు.



## ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి జగన్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

**కె.వి పాలెంలో పుస్తకాల పంపిణీ**

మండలంలోని కూనంనేని వారి పాలెం గ్రామంలో వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వేంకటేశ్వర్లు అధ్యర్యంలో ఎంపిపి పాఠశాలలో విద్యార్ధులకు బుక్స్ పంపినీ , మిఠాయిలు అందజేసారు.

**హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ**

మాజీ ముఖ్యమంత్రి జగన్ 52వ పుట్టినరోజు పురస్కరించుకొని చీమకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ లో వై ఎస్ భారతి సేవ సమితి పాటిబండ్ల రాజా సులోచన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నపురెడ్డి మస్తానరెడ్డి, క్రిస్టిపాటి శేఖర్ రెడ్డి మన్నం శ్రీధర్, పాటిబండ్ల గంగయ్య,తెలమేకల గాంధీ, గోపవరపు చంద్ర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల శారద,పాటిబండ్ల దానమ్మ,పాటిబండ్ల యువ రాజు, కొత్త మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎంపీడీవో



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడవ శనివారం క్లీన్ ప్రకాశం గ్రీన్ ప్రకాశం అనే నినాదముతో మెగా శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయము ఆవరణలో శుభ్రం చేసి ఎంపీడీవో రాఘవేంద్ర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరి పాలన అధికారి వజ్జా శ్రీనివాసరావు, ఈఓఆర్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్య మంత్రి , వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన దినోత్సవ వేడుకలు కందుకూరులో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి బుర్రా.మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తోకల కొండయ్య, ముప్పవరపు.కిషోర్ రావులకొల్లు బ్రహ్మనందం, గణేషం. గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న, చీమల. వెంకటరాజా, పాశం కొండయ్య,ఆవుల మాధవరావు,వల్లూరి కోటేశ్వరరావు, గేరా.మనోహర్, పిడికిటి. శంకర్, షేక్.రహీం, మోసంగి వెంకటస్వామి, యర్రమాల నాగభూషణం, షేక్ మస్తాన్‌వలి, పాటి.రమేష్, తలపనేని గోపి, పెయ్యల. వెంకట రమణయ్య,పల్నాటి. చెన్నయ్య, ఉచ్చులూరి రవీంద్ర,ద్రోణాదుల చైతన్య,ముప్పరాజు సుభాని, శ్రీనివాస దీక్షితులు, ముప్పరాజు శ్రీను, మాధవరెడ్డి, రేణమాల మహేశ్వరరావు,రావులకొల్లు బ్రహ్మానందంకు పాల్గొన్నారు.



# అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి




కందుకూరురూరల్, మేజర్ న్యూస్: పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని,అమిత్ షా ను వెంటనే కేంద్ర క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ ఎల్.రాజశేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద పి డి ఎస్ యు.,,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈనిరసన కార్యక్రమానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఐఎఫ్‌టియు, పి డి యస్ యు నాయకులు కామ్రేడ్ ఆర్ మోహన్ ఎల్.రాజశేఖర్ తదితరులు పూలమాల వేశారు. ఈసందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి కామ్రేడ్ ఎల్. రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, లాయర్ బ్రహ్మయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు నాంచార్లు, పి డి ఎస్ యూ మాజీ జిల్లా అధ్యక్షులు బాలకోటయ్య, నాగేశ్వరరావు, వెంకట్రావు, చంద్ర, సునీల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## క్వీన్స్ హైస్కూల్‌లో గణిత దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు, గణిత దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని క్వీన్స్ హైస్కూల్‌లో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వాటిలో భాగంగా నిర్వహించిన ఎక్స్ పోలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మ్యాథ్స్, ఇంగ్లీష్, తెలుగు, సోషల్ సబ్జెక్ట్ లకు సంబంధించి 215 ప్రాజెక్ట్‌లను రూపొందించి ప్రదర్శించారు. ప్రాజెక్టుల ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను క్వీన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. ఎక్స్‌పోకి వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో క్వీన్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ కమలేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లుమీన డేటా మ్యాట్రిక్స్ కంపెనీకి ప్రకాశం విద్యార్థులు ఎంపిక



కందుకూరు, మేజర్‌న్యూస్: మూడు లక్షల రూపాయల వార్షిక వేతనంతో పదిమంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు లుమీన డేటా మ్యాట్రిక్స్ కు ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్‌శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. శనివారం కంపెనీ హెచ్.ఆర్ లు మెక్సిల్, పెట్రిక్స్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో పదిమంది విద్యార్థులు మూడు లక్షల వేతనముతో ఉద్యోగ అర్హత సాధించారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో పది మంది విద్యార్థులు ఎంపిక కావడం కాలేజీ విద్యార్థులు సమర్థతకు తార్కాణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ కార్యకలాపాలను అకడమిక్ ఇన్ చార్జి ఎస్.ఎన్.మీరావలి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.కోటయ్య, ప్లేస్మెంట్ ఇన్ చార్జ్ సాహిత్య, ప్లేస్మెంట్ కార్యకలాప ఇన్ చార్జి సుమలత పర్యవేక్షించారు.

## విద్యుత్ అదాలత్ ద్వారా వినియోగదారుల సమస్యలు పరిష్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో నిర్వహించిన విద్యుత్ అదాలత్‌కు సిజిఆర్ఎఫ్ చైర్మన్ జస్టిస్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ అధ్యక్షతన జరిగింది. ఈ విద్యుత్ అదాలత్‌లో పొదిలి, దర్శి పరిసర ప్రాంత వినియోగదారులు విరివిగా పాల్గొని వారి యొక్క విద్యుత్ సమస్యలపై విన్నవించు కొని పరిష్కారం చేసుకున్నారు. విద్యుత్ అదాలత్‌కు 40వరకు పిర్యాదులు రాగా తక్షణమై 10 సమస్యలను పరిష్కారం చేశారు విద్యుత్ అదాలత్‌లో కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ ఫారం సాంకేతిక సంభ్యులు కే.వెంకటకృష్ణ, ఆర్థిక సభ్యులు ఆర్‌సిహెచ్.శ్రీనివాసరావు, ఇండిపెండ్ట్ సభ్యులు సునీత అలాగే ఒంగోలు ఆపరేషన్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కే.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, దర్శి అలాగే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, పొదిలి, దర్శి ఆర్.మోహనరావు, హరిబాబు, కృష్ణ రెడ్డి మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి & మర్రిచెట్లపాలెం టి.చంద్రశేఖరరావు, శ్రీనివాసరావు, దర్శి డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజినీర్, రెవెన్యూ సిబ్బంది,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్పీని కలిసిన టీడీపి నాయకులు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సబ్ డివిజన్ డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన యం మహేశ్వరరావును పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్‌లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా డిఎస్పీ మహేశ్వరరావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రజకుల ఆత్మీయ సమావేశంలో ఆరెకొండ హరిప్రసాద్



పామూరు, మేజర్‌న్యూస్: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో పుట్టిన తెలుగుదేశం పార్టీ రజకులకు సొంతిల్లు లాంటిదని రజక సాధికార సమితి ప్రకాశం జిల్లా కన్వీనర్ ఆరెకొండ హరిప్రసాద్ అన్నారు. రజకుల కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రపుశాల రామకృష్ణ ఎంపికైన సందర్భంగా విజయవాడ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రజకుల రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెకొండ హరిప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల టిడిపి హయంలో రజకులకు అత్యంత స్థానం టిడిపి కల్పించిందన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్య రంగాలలో రజకులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో రజకుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.

## అనివేటి మండపం నిర్మాణానికి రూ.90,516 విరాళం



కందుకూరురూరల్, మేజరన్యూస్: కందుకూరు గ్రామ దేవత శ్రీఅంకమ్మతల్లి దేవాలయం పునః నిర్మాణంలో భాగంగా కందుకూరు వాస్తవ్యులు పోటికెలపూడి వెంకట సుబ్బు సుందర రామారావు ధర్మపత్ని మహాలక్ష్మి కుమారుడు నరసింహ సాయి కౌశిక్ అనివేటి మండపం నిర్మాణమునకు 40,516 రూపా యలు, కాళిదాసు శ్రీనివాసమూర్తి కుమారుడు ఆదిత్య దత్త చరణ్ 50,000 రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గాండ్ల శ్రీనివాసులు,ఆవుల మాధవరావులకు అందజేశారు.

## జగన్ జన్మదిన వేడుకలలో జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు, తూర్పు వీధిలో ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు కార్యక్రమాల్లో మార్కాపురం మాజీ శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి, నాయకులు కార్యకర్తలతో కలిసి జంకె నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## వినియోగదారుల హక్కుల చట్టంపై నిర్వహించిన పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

పొదిలి, మేజర్‌న్యూస్ : వినియోగదారుల హక్కుల చట్టంపై శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 8,9,10 తరగతుల విద్యార్థినిలకు పొదిలి వినియోధారుల రక్షణ చట్టం కన్వీనర్ ధర్నాశి రామారావు, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపరీక్షల్లో ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించారు. ఈనెల 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి,వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ అపర్ణ, ప్రతినిధి, మరియు కళాశాల ప్రిన్సిపల్ ఎం.అనురాధ, గౌరవ సలహాదారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పణ

## విశేష అలంకారంతో దర్శనమిచ్చిన గోదాదేవి, పద్మావతి సమేత రంగనాధస్వామి

## సారె, వడి బియ్యం సమర్పించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ధనుర్మాసం తిరు నక్షత్రం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ గోదాదేవి అమ్మవారికి సారే సమర్పణ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శ్రీ శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీపద్మావతి నేతృత్వంలో జరిగిన అమ్మవారికి సారే, వడి బియ్యం సమర్పణ పండుగలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మన హిందూ పండుగ సాంప్రదాయాలను నేటితరాలకు గుర్తుచేస్తూ లక్ష్మీ పద్మావతి పండుగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకున్నారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలసి గోదాదేవికి పట్టుచీర, రవికె, గాజులు, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలు, విశేష రకాల, పండ్లు, అమ్మవారి ప్రీతికరమైన పిండి వంటలతో మహా నైవేద్యం సమర్పించారు. శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాధ స్వామికి ప్రాతఃకాలంలో స్వామివారికి అమ్మవారికి తిరుప్పళ్లాండు, తిరుప్పాల్లెలుచి, తిరుప్పావై పారాయణం ప్రధమ ఆరాధన, పూజ, అర్చన పూలతో అలంకారం నైవేద్యం హారతి సాత్తుమోరై ఆరవ పాశురం సమర్పణ నిర్వహించారు.

### కనులపండువగా నగరోత్సవం

శ్రీ గోదాదేవి అమ్మవారి నగరోత్సవం అత్యంత కమనీయంగా జరిగింది. చీమకుర్తి పల్లపోతువారివీధిలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నుంచి సాగిన నగరోత్సవం పురవీధుల్లో శోభాయమానంగా జరిగింది. భజనలు కీర్తనలతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి సారె, వడి బియ్యం సమర్పించారు. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్దబాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయిబాబు దంపతులు, శిద్దా వెంకట ప్రసాద్ దంపతులు శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా పుష్పాలత, శిద్దా జయభారతి, కొలిపర్తి వెంకట సుందరం, మద్ది వెంకట్రావు, మందపాటి శ్రీనివాసరావు, నల్లమల్లి శంకర్, వడ్డీ కాసులు, నూనె హేమ సుందర్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు హరివెంకట కుమారాచార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణశర్మ, దామోదర్, భార్గవ్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## కలెక్టరేట్ పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేసిన కలెక్టర్ అన్సారియా, జేసి, అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన పరిసరాల శుభ్రతా కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ. కలెక్టరేట్, నగరపాలక సిబ్బంది పాల్గొని చెత్తాచెదారాన్ని తొలగించారు. పిచ్చి మొక్కలను పీకి చీపురుతో కలెక్టరు ఊడ్చారు. జాయింట్ కలెక్టరు ఏకంగా కొడవలితో కలుపు తీసి చెత్తను ఎత్తి మున్సిపల్ ట్రాక్టరులో వేసి సిబ్బందిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రతా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా "క్లీన్ ప్రకాశం-గ్రీన్ ప్రకాశం' నినాదంతో ఈ కార్యక్రమాలను చేపట్టామన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అన్ని బహిరంగ ప్రదేశాలలో, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాలలో శుభ్రతా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చేనెల మూడవ వారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ ను క్లియర్ చేసే కార్యక్రమం చేపడతామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఆమె చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో టాయిలెట్ల నిర్వహణ పైనా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రభుత్వం చేపట్టే ఈ పరిశుభ్రతా కార్యక్రమాలలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. బి. చినఓబులేసు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# హెల్మెట్ ధారణ మీ కుటుంబానికి రక్షణ

## వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: హెల్మెట్ ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ఒక కుటుంబాన్ని రోడ్డు మీద పడకుండా చేస్తుందని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం సింగరాయకొండ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన హెల్మెట్ వినియోగంపై అవగాహనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ యాజమానిని కోల్పోయిన ఆ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో అర్ధం చేసుకోవాలని సూచించారు. ఇకనైనా హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం అలవర్చుకోవాలని కోరారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరిస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు రక్షణ కవచంలా ఉపయోగపడి ప్రాణాపాయం తప్పుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని మంత్రి తెలియజేశారు.

# మెప్మా మహిళలతో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు

## వంద రోజులు జీవనోపాధుల జాతర - మహిళలను ఆర్థికంగా బలోపేతం ప్రభుత్వ లక్ష్యం - మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటికో వ్యాపారవేత్త, జీరో పావర్టీ, పూర్ టు రిచ్, డబుల్ ఇన్కమ్ వంటి సీఎం లక్ష్యాలకు అనుగుణంగా మెప్మాలో జీవనోపాధుల జాతర వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై మెప్మా కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్‌లకు అవగాహన కల్పించారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్ ద్వారా 95% మంది సభ్యులను మ్యాపింగ్ పూర్తిచేసినట్టు చెప్పారు. ఈ మహిళలకు, వారి కుటుంబ సభ్యులకు అందుబాటులో, అమలులో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా మైక్రో, చిన్న మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ఏర్పాటు చేసిన జీవనోపాధులని 'ఆన్‌లైన్ లైవ్లీ హుడ్ ట్రాకర్' ద్వారా ఎప్పటికప్పుడు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. డ్వాక్రా మహిళా గ్రూపుల మాదిరిగా పురుషుల గ్రూపులను - నిర్మాణ రంగం, రవాణా రంగం, గృహసేవకులు, వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ కార్మికులు, భద్రతా సేవలు అందించే వర్గాలతో కూడా ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఈ కామర్స్ ద్వారా వివిధ రకాలైన టెక్నీషియన్స్, బ్యూటీషియన్స్, ఎలక్ట్రికల్స్, టీవీ, ఏసి మెకానిక్ సేవలను ఆన్‌లైన్ ద్వారా సంప్రదించిన వారికి నాణ్యమైన సేవలను సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా 'హోమ్ ట్రయాంగిల్' వారిచే ఎంపిక చేసిన నిష్ణాతులైన వారి సహకారంతో అందజేయుటకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశించిన విధంగా ప్రతి మాసంలో మూడో శనివారం ప్రతి కార్యాలయంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లు డి.సంతోష్ కుమార్, కే.రాణి, బీవీ ఫణి కుమారి, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి.కల్పన, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్‌లు, స్కిల్ డెవలప్మెంట్ శాఖ అనూష వారి సిబ్బంది పాల్గొన్నారు.





# ఫోరెన్సిక్, న్యాయ సంబంధ ప్రయోగశాలల పెంపుపై మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో జాతీయ ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాల మెరుగుదల పథకం, కొత్త నేరచట్టాల, ప్రయోగశాలలు, ఖాళీలు, పరిష్కరించవలసిన విషయాల నిన్నటితో ముగిసిన పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రక్షణ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌కుమార్ సమాధానమిచ్చారు. పౌర వివాదాల పరిష్కారానికి నేర ప్రయోగశాలలలో శాస్త్రవేత్తలు నేర దృశ్యాలు, అనుమానితులు, బాధితుల నుండి సేకరించిన సాక్ష్యాలను విశ్లేసించారని, రూ.2,254 కోట్ల ఆర్థిక వ్యయంతో 2024-25 నుంచి 2028-29 వరకు 'జాతీయ ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాల మెరుగుదల పథకాన్ని' ప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు. దీని వలన న్యాయ సంబంద పరీక్ష మౌలిక సదుపాయాలు, ఫోరెన్సిక్ నిపుణుల కొరత ప్రయోగశాలలో కేసులు వేగవంత పరిశీలన మెరుగుపరచడమైనదని వివరించారు.

## భాష్యం లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



రేపల్లే, మేజర్‌న్యూస్: గణితం కేవలం ఒక సబ్జెక్టు లాగానే కాకుండా మన నిత్య జీవితంలో అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతుందని అశ్రద్ధ చేయకుండా నేర్చుకోవాలని భాష్యం పాఠశాలల జోనల్ అధికారి హృదయ్ రాజ్ విద్యార్థులకు సూచించారు శనివారం భాష్యం పాఠశాలలో శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి గణిత దినోత్సవం సందర్భంగా భాష్యం పాఠశాలలో మాథ్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక గణిత నమూనాలను, పజిల్స్ ను రూపొంధించి ప్రదర్శించారు. ముఖ్యంగా సులభమైన సూత్రాలను ఉపయోగించి ఎదురుగ నిలబడ్డ వ్యక్తి ఎత్తును వయస్సును వెంటనే చెప్పే నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఏ.టి.ఎం పని చేసే విధానాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి, ఛాంప్స ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా గణిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతుల భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలంలోని కొండబోయినపల్లె, రంగనాయునిపల్లె గ్రామాల రెవెన్యూ సదస్సు జరిగినది. ఈ సందర్భంగా పలువురు రైతుల నుండి అర్జీలు స్వీకరించి అనంతరం డిటి మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో రైతులు తమకు సంభందించిన భూసమస్యలపై ఫిర్యాదులు అందజేస్తే పరిశీలించి సక్రమంగా ఉన్న ఫిర్యాదులు పరిష్కరించి రైతుకు న్యాయం జరిగేలా కృషిచేస్తామని రెవెన్యూ సదస్సులు ప్రజలు ఉపయోగించుకుని తమ భూసమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రెండు రెవెన్యూల పరిదిలో 24అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, పంచాయతీ ఉపసర్పంచ్ మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు), నాయకులు బొర్రాజునారాయణ(రష్యా) ఇండ్ల లక్ష్మణ్, ఐ.శ్రీను, బాలయ్య, పుల్లయ్య, దేవాదాయ సిబ్బంది డోలా శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో గల బస్టాండ్ సెంటర్‌లో మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు పర్యవేక్షణలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా దివంగత నేత రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పేదప్రజలకు అందించిన గొప్ప నేత జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, ఎక్కంటి రామిరెడ్డి, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, బాల గురువారెడ్డి, జనమాల జాన్ రత్నం, కోప్షన్ అక్బర్ వలి, తాటికొండ దాసయ్య, మందా కొండారెడ్డి, అబ్దుల్లా, దర్బాసుల మీరయ్య, తాడి రమణ రెడ్డి, వెంకటరెడ్డి, గుమ్మా ప్రసాద్ పాల్గొన్నారు.

# జననేత జగనన్న జన్మదినం సందర్భంగా వేడుకలు



గిద్దలూరు మేజర్ న్యూస్ పేదోడి ప్రతి గుండెని సంక్షేమ పథకాలతో తాకి.. ఏపీని అభివృద్ధి పథాన నడిపిన జననేత జగనన్న జన్మదిన వేడుకలు గిద్దలూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జననేత జగనన్న జన్మదినం ఊరూ వాడ పండుగయ్యింది. భారీగా కేక్ లు కట్ చేసి హ్యాపీ బర్త్ డే జగనన్న అంటూ శుభాకాంక్షలు తెలిపారు.జగనన్న నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని రాయచోటి నియోజక వర్గ ప్రజానీకం, వైఎస్ఆర్ సిపి శ్రేణులు ఆకాంక్షించి ఆశీర్వదించారు.నవరత్న పథకాలతో.. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో చరిత్ర సృష్టించిన జననేత వైఎస్ జగన్.2019-2024 మధ్య కాలంలో జరిగిన జగన్ పాలనలో విప్లవాత్మక మార్పులకు వేదిక అయి, సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందని కాపురం మాజీ ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.జగన్ మొదటి నుంచీ ప్రజలతోనే మమేకమయ్యారన్నారు.ఆయన పాదయాత్ర చేస్తే పల్లె,పట్టణం అనే తేడా లేకుండా కాలు కదిపాయని ఆయన గుర్తు చేశారు.దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అక్క చెల్లెమ్మలకు వివిధ సంక్షేమ ,అభివృద్ధి పథకాల ద్వారా రూ 2,83,866 కోట్ల నిధులను అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల్లోనే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ,1.34 లక్షల శాశ్విత ఉద్యోగాల నియామకాలను చేపట్టారన్నారు.2.60 లక్షల మంది వాలంటీర్లను నియమించారన్నారు

17 మెడికల్ కళాశాలలు,4 పోర్టులు,10 షిప్పింగ్ హార్బర్లును తెచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కుల,మత, పార్టీలకతీతంగా అర్హతే ఆధారంగా పెన్షన్లు,పక్కా గృహాలు తదితర ప్రభుత్వ పథకాలను అందించిన సంక్షేమ సారధి జగన్ అని కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.

# నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: గత 50 ఏళ్లకు పైబడి తాము కొనుగోలు చేసుకున్న భూములకు సంబంధించి అన్ని పత్రాలు ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు తమ భూములు ఎండోమెంట్ జాబితాలో నమోదు చేశారని, తమకు న్యాయం చేయాలంటూ పలువురు రైతులు అధికారులకు అర్జీలు అందించారు. మండలంలోని పెదపులివర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సును తహ సిల్దార్ ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అప్పారావు,సాంబశివరావు,పి. సునీల్,రావు వెంకట నారాయణ రావు,బొర్రా వెంకటేశ్వరవు,బొర్రా రాంబాబు, వాకా పాపారావు,బొర్రా శ్రీరామమూర్తి తదితరులు అర్జీలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 40 ఎకరాలకు సంబంధించి భూములు తమ పరిధిలోనే ఉండి తామే సాగు చేసుకుంటున్నామని, గత 50 ఏళ్లకు పైగా తాసిలు(భూమిశిస్తు) కట్టుకుంటూ,పట్టాదారు పాస్ పుస్తకాలతో సహా రిజిస్ట్రేషన్ తో పాటు అన్నీ కలిగి ఉన్న మా భూములను దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చాయంటూ తమకు ఆటంకం కల్పిస్తున్నారని వారు వాపోయారు.2019 సంవత్సరంలో కూడా ఈ విషయంపై అప్పటి ప్రభుత్వానికి విన్నవించుకున్నామని,అయినా అప్పటినుంచి ఈ సమస్య అలాగే ఉందని,ఇప్పటికైనా అధికారులు దీనిపై సత్వరమే విచారణ జరిపి తమకు న్యాయం చేయాలంటూ వేడుకొన్నారు.వాస్తవంగా దేవాదాయ శాఖ అధికారులు తెలిపినటువంటి సర్వే నెంబర్ 171 లేదని,అయినప్పటికీ గతంలో బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొంది ఉన్నామని,నేడు ఎండోమెంట్ పరిధిలోకి వెళ్లిందంటూ అధికారులు తెలియజేస్తున్నారని,ఈ విషయంపై ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అలాగే డిపార్ట్మెంట్ అధికారులను కలిసి వివరించడం జరిగిందని, అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదంటూ వాపోయారు.రెవెన్యూ సదస్సుల ద్వారా అయినా మాకు న్యాయం చేయాలంటూ రైతాంగం కోరుకుంటున్నారు.

# ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ లో రక్తదానం చేశారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించి, సర్వమత పార్ధనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్, రేపల్లె జిల్లా పరిషత్ సభ్యులు బొర్రా లక్ష్మి శ్రీనివాసరావు, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, మాజీ డిసిఎంఎస్ చైర్పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, చిత్రాల ఒబేద్,చిమాటా బాలాజీ, కృష్ణారెడ్డి, కాటూరి శివ, పట్టెం శ్రీనివాసరావు, ఆలా రాజ్ పాల్, మం డల పరిషత్ సభ్యులు మేడికొండ అనిల్,వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కుకింగ్ నిర్వాహకులకు శుభ్రత పరిశుభ్రతపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐటిసి వారి ఆధ్వర్యంలో కుకింగ్ నిర్వాహకులకు శుభ్రత పరిశుభ్రతపై శనివారం స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈ శిక్షణకు మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్రవదన్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పిల్లలకు నిర్వహిస్తున్న కుకింగ్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విధానం గురించి ఈ శిక్షణలో ప్రధానంగా ఏడు అంశాలపై ఐటిసి ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి విధి విధానం గురించి ఈ శిక్షణలో వివరించడం జరిగిందన్నారు. పిల్లలకు అన్నం వడ్డించే సమయంలో తప్పనిసరిగా మాస్కోలు ధరించి చేతులు గ్రౌజులు ఏర్పాటు చేసుకొని పిల్లలకు భోజనం వడ్డించాలని నేను ప్రక్రియ పై ఈ శిక్షణలో ఇవ్వడం జరిగింది అన్నారు. ఇలా చేయటం వల్ల రోగాలు సోకకుండా ఉంటాయని మరోసారి గుర్తు చేశారు. మనం శుభ్రంగా ఉంటే పరిసరాలు శుభ్రంగా ఉంటాయని ఉద్దేశంతో విద్యార్థులకు భోజనం చేసేటప్పుడు చేసిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని అనే ఈ శిక్షణలో కూడా తెలియపరచడం జరిగిందన్నారు. అయితే ఎక్కడపడితే అక్కడ ఉండటం మరి కొంతమంది పిల్లల నుంచి వండుకొని రావటం అది బాగా లేక కొంతమంది తినకపోవడం ఇలా జరగటం వల్ల పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు. కావున అలా కాకుండా శుభ్రత పరిశుభ్రత పాటిస్తే మంచి భోజనం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అందిస్తున్నారని పిల్లలు తృప్తిగా భోజనం చేసే విధంగా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు వెళ్లే రహదారి అయ్యప్పస్వామి దేవస్థానం పీఠం నందు అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు శనివారం సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్, మన్నేపల్లి సురేష్ బ్రదర్స్ స్వాములకు భోజనవితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దీక్షాస్వాము లకు భోజన వసతి కల్పించడం అభినంద´నీయమని తెలిపి భోజనదాతలు మన్నే పల్లి వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యు లను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పలువురు స్వాములు, స్థానికులు ఉన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ యు.విజయభాస్కరరావు ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనమా ట్లాడుతూకా ర్యాలయానికి ఎంతోమంది సమస్యలపై వస్తుంటారన్నారు. కార్యాలయ ఆవరణ చుట్టూ చెట్లతోఅల్లుకుపోయి విష జంతువులు ఉన్నాయని ఆయన ఆలోచి ంచి కార్యాలయ సిబ్బంది అయినా వీఆర్ఏల సహాయంతో ముళ్ళ చెట్లను తొలగించి శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు షేక్ రసూల్, డి.రఫీ, చల్లగాలి చెన్నయ్య, కిషోర్, కేశవ, వెంగయ్య, పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణంను కాపాడాలని, మానవత సేవ సంస్థ చైర్మన్ దేవత వర ప్రసాద్ అన్నారు. ఎంపీపీస్ కట్టుబడిపాలెంలో వరల్డ్ మెడిటేషన్ డే సందర్బంగా శనివారం పాఠశాల ఆవరణలో దర్శి మానవత సేవా సంస్థ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొక్కలు దేవత వరప్రసాద్ డొనేషన్ చేశారు. సుమారు 30 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంనకు చైర్మన్ దేవత ప్రసాద్, పోతవరం హైస్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ పోతవరం స్కూల్ హెడ్మాస్టర్, సంస్థ అధ్యక్షులు డి.వెంకట్ రెడ్డి, సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఎస్.శేషంవారి పాలెం హెచ్ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎంపీపీస్ కట్టుబడివారి పాలెం హెచ్‌యం మస్తాన్ వలి నిర్వహించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరు గ్రామ సచివాలయంలో గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఐ.శ్రీనివాసరెడ్డి దంపతులు గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు క్రిస్మస్ పండగ సందర్భంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు క్రిస్మస్ పండగ జరుపుకోవాలని దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ఆదేశాల మేరకు పారి శుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టామని ఆయన అన్నారు. ఎంపీడీవో కే.సుందర రామయ్య పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిశుద్ధ కార్మికులను ఎంపీడీవో కే.సుందర రామయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మారం వెంకా రెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎం.సుజాత, ఐ.సుబ్బారెడ్డి, సర్పంచ్ చార్లెస్ సర్జన్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికే సదస్సులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రెవిన్యూ సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. మండలం కెల్లంపల్లిలో శనివారం రెవిన్యూ సదస్సు జరిగింది. జగత్ నగర్‌కు చెందిన వల్లపు నాగరాజు, ఇంకొకందరికి ఇచ్చిన డీకే పట్టాలకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని భూమి చూపించాలని భూ ఆక్రమణదారులు నుండి కాపాడాలని రెవెన్యూ సదస్సులో తాసిల్దార్‌కి సిపిఎం నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, కొండలు, సత్యం బాధితులతో కలిసి అర్జీలను అందచేశారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని వీరి భూమి వీరికి చెందేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సులో 11 అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రవి, నరసింహం, మంజుల, నాగరాజు, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన దర్శిలో శనివారం చోటు చేసుకుంది. దర్శిలో జె.కె హోటల్లో పనిచేస్తున్న చల్ల శివప్రసాద్(28) పొదిలి రోడ్లో స్కూటీపై వెళుతూ గణేష్ రెస్టారెంట్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టుకి ఢీ కొట్టాడు. సంఘటనా స్థలంలోని మృతి చెందాడు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మైనార్టీ అధ్యక్షులు కుమారుడ్ని పరామర్శించిన ఉదయ్‌శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ కుమారుని గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా సంబంధిత వైద్యుల సహకారము అందేలా కృషి చేశారు.

# హెల్మెట్‌పై అవగాహన: అర్బన్ సిఐ సురేష్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పోలీసులు వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించి రాచర్ల గేట్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల ఉపయోగాలు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలుగు అనార్ధాలను సీఐ సురేష్ ప్రజలకు వివరించి చెప్పారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా మెలగాలన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అలా ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించినట్లుగా సీఐ తెలిపారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని అర్బన్ సీఐ సురేష్ ప్రజలకు వెల్లడించారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా పంతాని మురళీధర్‌రావు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కృష్ణపశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ రావు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అమృతలూరు మండలం కూచిపూడి లో జరిగిన కార్యక్రమంలో పీసీ చైర్మన్ గా ఎన్ని కైన సందర్భంగా జరిగిన సభలో మురళీధర్ రావు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించడంలో చివరి సాగు భూమి వరకు నీరందే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్,వారి సోదరుడు అనగాని శివప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే డైరెక్ట్ గాను,ఇన్ డైరెక్ట్ గా సహకరించిన నాయకులకు అభినందనలు తెలిపారు.ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పంతాని మురళీధర్ రావును మంత్రి కొలుసు పార్థసారథి,ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు,సీనియర్ టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్, పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు,డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి, ఆర్డీఓ రామలక్ష్మి పలువురు నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## పందిళ్లపల్లి జడ్పీ హైస్కూల్‌లో రామానుజన్ జయంతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ హై స్కూల్ పందిళ్ళపల్లిలో, భారతదేశం గర్వించదగ్గ మేధావి అయిన శ్రీ రామానుజన్, డిసెంబర్ 22 జయంతి సందర్భంగా పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల స్థాయిలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులైన కటకం నారాయణ, గుంటూరు శివశంకర్ , మెడబలిమి డేవిడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు జూనియర్స్ , సీనియర్స్ స్థాయిలలో శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ, నిజజీవితంలో గణిత శాస్త్ర ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వ పోటీ విన్నూత్న పద్ధతిలో గణిత శాస్త్ర క్విజ్ పోటీలు, గణిత శాస్త్రానికి సంబంధించి బాలికలకు గణిత ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. తదుపరి విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో సభను ఏర్పాటు చేసి, ముందుగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి.ఎల్. యన్. నరసింహం ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు రామానుజానికి ఘనంగా పూలమాలలతో, పుష్పాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చైతన్య, భవానీ దేవి, నిర్మల, లలితా పరమేశ్వరి, కల్పన, రాజేశ్వరి, స్టాఫ్ సెక్రటరీ బుద్ధిమోహనరావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, ఫిజికల్ డైరెక్టర్లు కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు సహకరించడం జరిగిందని తెలిపారు.

## ఫసల్ బీమా ప్రీమియం 30 తేదీలోపు చెల్లించాలి



రేపల్లే మేజర్ న్యూస్: ఫసల్ బీమా ప్రీమియం ఈ నెల 30వ తేదీ లోపు చెల్లించే విధంగా వ్యవసాయ శాఖ సహాయకులు రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్ విజయబాబు కోరారు.శనివారం రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకుల సమీక్ష సమావేశంలో ఏడిఏ విజయ్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ 2024- 25 కి సంబంధించి ఈనెల 30వ తేదీ లోపు లోన్ తీసుకున్న తీసుకొని ప్రతి రైతు కూడా బ్యాంకు వద్దకు వెళ్లి పి యం ఫసల్ బీమా యోజన పథకం కి ప్రీమియం చెల్లించేలా చూడాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. కౌలు కార్డు ఉన్న రైతులకు జి ఎల్ జి గ్రూపులు ఏర్పాటు చేసి పంట రుణాలు ఇప్పించాలని వి ఏ ఏ లకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ప్రతి రైతుకి కూడా మద్దతు ధర దక్కేలా చూడాలని ధాన్యం కొనుగోలు సిబ్బందికి గ్రామ వ్యవసాయ సహాయకులు మద్దతు గా నిలవాలని తెలిపారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుక



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు అశ్విని కుమార్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీ రామానుజన్ జయంతి వేడుకను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణిత దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి గణిత మేధావిగా ఆయన తయారైన విధానాన్ని విద్యార్థులకు వివరించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తార్కిక ఆలోచనలను పెంపొందించుకొని రామానుజన్ లాంటి మేధావులై గొప్ప పేరును ప్రతిష్టను తీసుకరాగలిగినంత వాళ్లు కావడానికి, ఉపాధ్యాయుడు చెప్పినవి ఎప్పటికప్పుడు నేర్చుకొని తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఆ లక్ష్యం చేరుకునే దిశగా కృషిచేసి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు క్యూబ్ సెట్టింగ్ నందు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నిర్మల కుమారి, విశ్వరూపం, రహమత్, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకాశం డిఎంహెచ్‌ఓగా తెలగతోటి వెంకటేశ్వర్లు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా పనిచేయుచున్న డాక్టర్ తెలగతోటి వెంకటేశ్వర్లు పదోన్నతి పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు పంపిన జీవో కాపీ ద్వారా ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు బాపట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది.

## వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకోవాలని సింగరాయకొండ సిఐ సిహెచ్, హజరత్తయ్య వాహనదారులను హెచ్చరించారు. టంగుటూరు సమీపంలోని ఉత్తర బైపాస్ టోల్ ప్లాజా వద్ద శనివారం వాహనదారులను ఉద్దేశించిన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకోవాలని తెలిపారు. హెల్మెట్ లేని వారు హెల్మెట్ కొనుక్కోవాలని తెలిపారు. అలాగేడ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ పత్రాలు ప్రతి ఒక్కరి దగ్గర ఉంచుకో వాలని తెలిపారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వారికి అపరాధ రుసుము విధించి వారి చేత కట్టించి నట్లు సిఐ హజరత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహనరెడ్డి 52వ పుట్టినరోజు సందర్భంగా శనివారం బెంగుళూరు నగరంలో మండలంలోని అయ్యలూరి వారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సంక్షేమపాలన అందించి ప్రజలకు అందుబాటులో ప్రజలమధ్య సమస్యల పరిష్కారం కోసం సచివాలయ వ్యవస్థను నెలకొల్పి సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతిఒక్కరికి అందించిన జనహృదయ మహానేత జగన్మోహనరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డివెంకటరెడ్డి, గూడపురెడ్డి రమణారెడ్డి, పాలగుళ్ల వెంకటరెడ్డి, యస్.శివారెడ్డి, డబుల్ రెడ్డి, యం.రమణారెడ్డి, పలువురు వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

## పెట్రోలు బంకు ఏర్పాటు వద్దని కలెక్టర్‌ను కోరిన కందుకూరు అభివృద్ధి కమిటి



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు సమస్యలపై కందుకూరు అభివృద్ధి కమిటి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు కందుకూరు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయవద్దని కలెక్టర్‌ను కోరారు. రాళ్లపాడు ప్రాజెక్ట్ లో వాటర్ లిఫ్టింగ్ కోసం జెట్ పంప్ మోటార్స్ 50 హార్స్ పవర్ ఏర్పాటు చేయాలన్నారు. చుక్కల భూములకు 22 ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి యాజమాన్యం హక్కులు కల్పించాలన్నారు. ప్రకాశం కాలనీ అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం అందజేయాలన్నారు. కందుకూరు అది ఆంధ్ర కాలనీ ఎస్సి కార్పొరేషన్ భూముల కు అమ్ముకునే హక్కులు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని తూర్పు గంగవరంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. మండల కేంద్రమైన తాళ్లూరులో కోట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గంగవరం మాజీ ఉప సర్పంచ్ గుజ్జుల యోగిరెడ్డి, వైసిపి యువ నాయకులు గుజ్జుల వెంకటేశ్వర్ రెడ్డి (గోల్డ్), మాజీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పి.దేవదానం, గుజ్జుల వంశీ లాల్ రెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి వై.మధు, షేక్ ఫజూల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుద్దేటి శ్రీనివాస్ రెడ్డి(జగన్) షేక్ కాలేశా (బచ్చా), పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలను పుల్లలచెరువు మండల కేంద్రంలో వైఎస్ఆర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత ఉమ్మడిరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధే లక్ష్యంగా పరిపాలించాడు అని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలంలో ప్రజలలో వ్యతిరేక వచ్చిందని అన్నారు. ప్రజలను మోసం చేసి నెరవేర్చాలని సూపర్ సిక్స్ వాగ్దానాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని 2029లో మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయడానికి అందరూ కంకణ బద్ధులై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.అనంతరం నాయకులు కేక్ కట్ చేసి జగన్ పుట్టిన రోజు సందర్భంగ ఒంటరి మహిళలు,అనాథలకు చీరల పంపిణీ చేసిన తరువాత అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమ సారధి వైఎస్ జగన్

మార్కాపురం, మేజర్ న్యూస్. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని స్థానిక గడియారం స్తంభం సెంటర్ ఏర్పాటు చేసి ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ, రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తూర్పు వీధిలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైకాపా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారము ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిన ఘనత ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు ఎప్పుడు?

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

మార్కాపురం, మేజర్‌న్యూస్: తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేస్తామని, వెలుగొండ ప్రాజెక్టుకి అధిక సంఖ్యలో నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేస్తామని, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తామని, మార్కాపురంలో షాదీఖానా నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని పలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా వాటి గురించి మాట్లాడక పోవడం శోచనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శనివారం మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం వర ప్రసాదిని అయిన వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం ప్రారంభించి మూడు దశాబ్దాలు అయిన వైసీపీ మరియు తెలుగుదేశం ప్రభుత్వాలు ప్రాజెక్ట్ నిర్మాణంలో అలసత్వం వహించాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 80శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే మిగిలిన 20శాతం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో జగన్, చంద్రబాబు ఇద్దరు విఫలం చెందారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అలాగే రోడ్లను, గుంతలను మరమ్మత్తులు చేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని సైదా కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మోషే, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనా బాను, పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిసిసి సభ్యులు తిరుమల శెట్టి రామయ్య, న్యాయవాది షేక్ మతిన్, కొనకల మెట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిసినం ఇమ్మానియేల్, పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముల్లా జిల్లాని, మైనార్టీ నాయకులు షేక్ బాషా, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, షేక్ సుభాని, ఇస్మాయిల్, షేక్ ఇమ్రాన్, సయ్యద్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా జగన్‌మెహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు: మేరుగ నాగార్జున

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైసిపి వ్యవస్థాపకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను నేడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో హర్షనీయమని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ మేరుగా నాగార్జున పేర్కొన్నారు. సంతనూతలపాడులో శనివారం మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి నాయకత్వంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని



ప్రారంభించి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను కేటాయించారని నాగార్జున వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ, ఎంపీటీసీలు కే.వెంకటేశ్వరరావు, కే.సుబ్బారావు, ఎస్‌కె రంతుల్లా, టి.సుజాత, ఎల్.నాగేశ్వర రావులు, వైసిపి నాయకులు తన్నీరు మోహన రావు, వల్లపు శీను, టి.శేషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఉడుముల నివాసంలో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు పొదిలి పట్టణంలోని కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసులు రెడ్డి నివాసంలోశనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళి కృష్ణ, పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవ రెడ్డి, నారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,సూరెడ్డి రాజారెడ్డి, గోరె వెంకటేశ్వర్లు రెడ్డి,పిల్లి సుబ్బారెడ్డి,ఉడుముల నరేంద్ర రెడ్డి, ఏలూరి శేషిరెడ్డి, సింగారెడ్డి మహేష్ రెడ్డి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన హృదయనేత జగన్మోహనరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించి ప్రజాభిమానాన్ని పొందిన జనహృదయనేత మాజీముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని పలువురు వైసీపీ నాయకులు అన్నారు. శనివారం మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను స్థానిక మండల వైసిపి కార్యాలయంలో మండల వైసిపి అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వైసిపి సీనియర్ నాయకులు మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వపాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల అభిమానాన్ని చిరస్థాయిగా పొందిన సకలజన హృదయనేత వైయస్ జగన్మోహనరెడ్డి అని తెలిపి జగనన్నకు మండలం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగుచేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో బి.వెంకటయ్య, మేకల బాలు, మితికాల గురవయ్య, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు బొట్లా చిరంజీవి, మన్నేపల్లి పెద్దన్న, తోట రమేష్, వాసు, బాలయ్య, గౌస్ బాషా, దేవరాజు, అద్దంకి రమణయ్య, కొండయ్య, పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని నటరాజ్ కూడలిలో ఎస్సై వి.మహేష్ ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించి తీసుకోవాల్సిన ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్టు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆధారిత ధ్రువపత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడంపై అవగాహన ర్యాలీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకొండి అనే నినాదంతో ప్రకాశం జిల్లా ఏస్.పీ. ఏ.ఆర్.దామోదర్ ఉత్తర్వుల మేరకు నాగులుప్పలపాడు ఎస్సై ఆధ్వర్యంలో శ్రీకాంత్, వారి సిబ్బంది, ప్రజలు అందరు కలసి హెల్మెట్ ధరించడం పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, స్టేషన్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించినట్టు మండల తాసిల్దార్ బి.జనార్ధన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పాలేటిపాడు పంచాయతీ పరిధిలో ఉన్న పీఎం వి.కంద్రికలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో 10 అర్జీలు వచ్చినట్టు ఆయన చెప్పారు. వచ్చిన ప్రతి అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కారం మార్గం చేపడతామని ఆయన తెలిపారు. ఈ సదస్సులో మండల సర్వేలు వై.బాబురావు మాల్యాద్రి పాల్గొన్నారు.

## బాపట్లలో జగన్ జన్మదిన వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయం ముందర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కోన రఘుపతి ఆదేశాల మేరకు బాపట్ల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలోని నటరాజ్ సెంటర్లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డివిగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదిస్తూ ఆంధ్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారు.ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి. ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ శ్రేణులతో శనివారం.ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మాజీ సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ యక్కంటి లింగారెడ్డి రాంభూపాల్ రెడ్డి, షేక్ మజీద్, వైఎస్ఆర్ అభిమానులు, శ్రేణులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వివాదాస్పద స్థలంలోకి ఎవరూ వెళ్ళరాదు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో బీసీ కాలనీలో ఒక స్థల వివాదంపై తహసిల్దార్ సృజన్ కుమార్ ఆ స్థలంలోకి ఎవరూ వెళ్లకుండా ఆదేశాలు జారీ చేశారు. వివాదాస్పద స్థలంలో ఉన్న నిర్మాణాలను ఇరువర్గాలు కూల్చివేసుకున్నారు. ఆపై శనివారం తెల్లవారుజాము నుండి ఇరువర్గాలు ఘర్షణ పడుతుండటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆ స్థలం వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నించినా వారు ఘర్షణ పడుతుండగా వెంటనే మండల మ్యాజిస్ట్రేట్ తాహసిల్దార్ సుజన్ కుమార్ కు సమాచారం అందించారు. ఈ క్రమంలో తహసిల్దార్ రెండు వర్గాలు వివాద స్థలములోకి వెళ్ళరాదని ఆదేశాలు జారీ చేసి, ఆ స్థల వివాదంలో వారిని బైండోవర్ చేయించి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో హాజరు కావలసిందిగా ఆదేశించారు. అప్పటివరకు ఆ స్థలములోకి ఎవరూ వెళ్లరాదని, గ్రామ రెవెన్యూ సిబ్బందిని ఆ స్థలాన్ని పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై, పోలీసు సిబ్బంది రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న పుట్టినరోజు వేడుకల్లో మేరుగ నాగార్జున



మద్దిపాడు, మేజర్‌న్యూస్: వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను మద్దిపాడులో మండల పార్టీ అధ్యక్షులు మండవ అప్పారావు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ జగనన్నను భారీ మెజార్టీతో గెలిపించుకొని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ముందుగా ఆయన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. మద్దిపాడు ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎం.పీ.పీ వాకా అరుణ, వాకా కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, మోరబోయిన సంజీవరావు, పార్టీ సీనియర్ నాయకులు గుడ్డ పోతల రవి, పిట్టల ఆంజనేయులు, లక్ష్మీనారాయణ రెడ్డి, నల్లూరి మహేష్, బొమ్మల రామాంజనేయులు, నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు మెరుగు పద్మ, బొమ్మలు దేవదాసు, ప్రభాకర్, అన్వేష్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బెజవాడ రాము, సన్నపురెడ్డి రవణమ్మ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో షేక్ బుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం బెంగుళూరు నగరంలో కోవిలంపాడు గ్రామానికి చెందిన వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్) అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల ఆనందోత్సాహాల మధ్య బుజ్జిబ్రదర్స్ కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపంచుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం అనేక కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్న జననేత అని తెలిపి మాజీముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. అదేవిధంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో జగన్ జన్మదిన వేడుకలను సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో షేక్ బుజ్జి, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు మన్నం శ్రీదేవి అధ్యక్షతన ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ నిత్యజీవితంలో మనం ప్రతి చోట గణితాన్ని ఉపయోగిస్తామని అది చాలా అవసరం అని తెలియపరిచారు. గణిత ఉపాధ్యాయుడు ఎన్.వి. రమేష్ శ్రీనివాస రామానుజన్ గారి జీవిత చరిత్రను విద్యార్థులందరికీ అర్థమయ్యేలా విపులంగా తెలియపరిచారు. విద్యార్థులకు గణితం తో ముగ్గులు వేయించి, పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, పర్రె వెంకట్రావు, శరత్ చంద్రబాబు, సుబ్రహ్మణ్యం, చక్క కోటేశ్వరరావు, పల్లె కృష్ణమూర్తి, షకీలా, నిర్మల, ఉష, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగించిన జేసి గోపాలకృష్ణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం మద్దిపాడు ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం కార్యక్రమంలో భాగంగా చెత్తను ఉడ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి అధికా రులు పనిచేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా శనివా రం ఉదయం మద్దిపాడు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎంపీడీవో వి.జ్యోతి, తహసి ల్దార్ సృజన్ కుమార్, డిప్యూటీ తహసి ల్దార్, ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో జగన్ జన్మదిన వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలోని వృద్ధులకు గడ్డం మస్తాన్ వలి బ్రెడ్, ఫ్రూట్స, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డం మస్తాన్ వలి (బాపట్ల జిల్లా వర్క్స బోర్డ్ సెక్రటరీ) ముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలు మేలు పొందారని ప్రతి వర్గానికి జగన్ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం మస్తాన్ వలి, ఆశ్రమ నిర్వాహకుడు శివ రాజేష్, ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందున్న మదర్ థెరీస్సా కాంశ్య విగ్రహం వద్ద మదర్ థెరీస్సా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మదర్ థెరీస్సా ట్రస్ట్ ఫౌండర్ శుద్దపల్లి శశిబాబు అధ్యక్షత వహించి ముఖ్య అతిధిగా ఫాదర్ హృదయ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాక్యోపదేశకులు యం.ఐజక్ పాల్గొని క్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరూ అలవర చుకోవాలని పాపులను రక్షించుటకు ఆయన దైవ మానవునిగా ఈ లోకమునకు వచ్చారిన తెలిపారు. ఈకార్యక్రమంలో పాస్టర& ఎలీషా చార్లెస్, జేసుదాసు, పాటిబండ్ల బాషా, రాయపాటి అంకయ్య తదితరులు పాల్గొన్నారు. క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించి దేవున్ని మహిళారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రేమ విందులో పాల్గొన్నారు.

## భైరవకోనలో పోలీసు ఉన్నతాధికారుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచి ప్రముఖ పర్యాటక క్షైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం గుంటూరు ఎసిబి డియస్పీ టి.వి.వి.ప్రతాప్ కుమార్ కుటుంబసభ్యులు, సిట్ సిఐ జి.శ్రీధర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించిన అనంతరం శ్రీత్రిముఖదుర్గ భర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనలమేరకు అర్చకులు పోలీసు ఉన్నతాధికారులను కుటుంబసభ్యులను పూలమాలల తో దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భైరవకోన విశిష్టతను అధికారులకు అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు టి.వి.వి.ప్రతాప్ కుమార్, జి.శ్రీధర్ కుటుంబ సభ్యులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని వైయ స్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత సంక్షేమ పథకాల రథసారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ప్రజా వైద్యశాల నందు రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, జేసీయస్ మండల కో ఆర్డినేటర్ వెలిచెర్ల ధనకోటి, జిల్లా ఎస్సీసెల్ సభ్యులు వెలిచెర్ల చంద్రశేఖర్, ఎంపీపీ ప్రతినిధి మోహన్ బాబు, వైస్ ఎంపీపీ పజిల్, ఖాదర్ బాషా, లేళ్ళపల్లి చంద్రశేఖర్, మేడిద నాగేశ్వరరావు, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, కోటు కోటయ్య, జమ్ము మాధవ్, కట్ట శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంతంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




రేపల్లే, మేజర్‌న్యూస్: మండల తీర ప్రాంతమైన లంకెవాని దిబ్బ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వాలంటీర్లు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా జగనన్న మా హృదయాలలో ఉన్నారని రాష్ట్రానికి ఎంతో మేలు చేసిన వ్యక్తి జగనన్న అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# సమస్యలను వెంటనే పరిష్కరిస్తాన్న తహసీల్దార్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏళ్ళ తరబడి పరిష్కారం కాని రెవిన్యూ సమస్యలను తహసీల్దార్ యం.శ్రావణ్ కుమార్ వెంటనే పరిష్కారం చూపి ప్రజలు మన్నలను పొందుతున్నాడు. ప్రజలు రెవిన్యూ సదస్సులను ఉపయోగించుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ కోరారు. మండలంలోని దర్శి పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. గ్రామ సమస్యల గురించి, భూముల విషయంపై ఆన్లైన్ సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తానాచింతలలో ఏళ్ళ తరబడి గ్రామంలో స్మశానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ శ్రావణ్ కుమార్ వెంటనే స్పందించి స్మశానానికి స్థలాన్ని గుర్తించి, ఆ స్థలంలో ఉన్న చిల్ల చెట్లును తొలగించి గ్రామస్తులకు అప్పగించారు. ఏళ్ళ తరబడి పరిష్కారం లేని సమస్య కు నిముషాలు వ్యవధి లో సమస్యను పరిష్కరించిన తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శభాష్ తహసీల్దార్ అని గ్రామస్తులు అంటున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొని ఉన్న రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తుంటే చాల ఆనందంగా ఉందన్నారు. గ్రామాలలో ఏళ్ళ తరబడి పరిష్కారం కాని సమస్య లు రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం అవుతున్నాయి అన్నారు. నిర్నిత కాల వ్యవదిలో సమస్యలు పరిష్కరిస్తామని రీసర్వే ఆడంగల్‌లో చేర్పులు మార్పులు, సర్వే నెంబర్లు సరి చేయడం, ఆర్.ఎస్.ఆర్ రికార్డులు, భూమి కొనుగోలు, విక్రయలు అనంతరం పేర్లు మార్పిడి, ఆక్రమణలు, నిషేధిత భూములు జాబితా నుండి తొలగించిన వాటి వివరాలు తెలుసుకోవడానికి రెవిన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హసన్ బాద్ లోరెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. తాసిల్దార్ కన్నెర శాంతి మాట్లాడుతూ సంబధిత దీర్ఘకాలిక సమస్యలతోపాటు అర్హులైన లబ్ధిదారులు అందరికీ సంక్షేమ పథకాలను అందజేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ అన్నారు. మండలంలోని హసన్‌బాదులో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజలవారి సమస్యలను ఆమెఅడిగి తెలుసుకున్నారు. అలాగే జరిగిన సభలో బాధితుల నుండి వారు అర్జీలు స్వీకరించారు. నిర్ణీత సమయంలో దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు. అలాగే సంక్షేమ పథకాల కోసం అందిన దరఖాస్తులను సంబధిత అధికారులకు నివేదించి మంజూరుకు కృషిచేస్తామని తెలిపారు. టి.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు ప్రజల నుంచి వచ్చే సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల సర్వేయర్ సురేష్ కుమార్, విఆర్వోలు, సునీత, ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మండల వైసిపి అధ్యక్ష పదవి కోసం పరువులు నేతలు పోటాపోటీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో గ్రామ కమిటీలు ఎన్నికల ప్రక్రియ పూర్తయింది అయితే ఇంకా మండల అధ్యక్ష పదవి కోసం ఎవరికి అనేది నాకంటే నాకే అంటూ పరువు నేతలు పోటాపోటీలో ఉన్నారు. గతంలో ఈ మండలంలో వద్దినేనివారిపాలెం గ్రామానికి చెందిన గాలి శీను కన్వీనర్‌గా చేసి ఉన్నారు. అలాగే నరసింగోలు గ్రామానికి చెందిన పాటిబండ్ల నాగేశ్వరరావుతో పాటు ఇప్పుడు ప్రస్తుతం కన్వీనర్‌గా వావిలేటిపాడు గ్రామానికి చెందిన బత్తిన మదన్ మనోహర్ వీళ్లంతా కమ్మ సమాజ వర్గానికి చెందిన వాళ్లే అయితే గ్రామాల్లో కమిటీలు క్యాంపు కార్యాలయంలో పూర్తయింది ఇంకా అధ్యక్ష పదవి కొత్తవాళ్ళకి ప్రాధాన్యత ఇస్తారా మళ్లీ పాత వాళ్లకే ఇస్తారా లేదా ప్రస్తుతం నిర్వహిస్తున్న కన్వీనర్ కే ప్రాధాన్యత ఇస్తారా తర్జనభజనలో ఉంది. అయితే ఈ మండలంలో వీరితోపాటు శతకుపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కొరుకోటి వెంకటేశ్వర్లు ఈ అధ్యక్ష పదవి కోసం కన్ను పడి ఉందని ఇప్పటికే రాష్ట్ర నాయకుల చేత కూడా సంబంధాలు ఉన్నట్టు సమాచారం ఇతను గతంలో కూడా ఈ అధ్యక్ష పదవి కోసం పోటీ పడినట్టు అయితే వీళ్ళ కాక జరుగుమల్లి పంచాయతీకి చెందిన పందులూరి వారి పాలెం గ్రామ సీనియర్ నాయకుడు అంగబలం ధన బలం రాజకీయ బలం ఉన్న వ్యక్తి పిన్నిక శ్రీనివాసులు ఈ అధ్యక్ష పదవి కోసం బరిలో ఉన్నట్టు వినికిడి అయితే ఆది స్థానం ఈ కమ్మ సమాజ వర్గానికి చెందినవారికి ప్రాధాన్యత ఇస్తుందో ఏమో వేచి చూడాల్సిందే అంతేగాక రెడ్డి సమాజ వర్గానికి చెందిన తూమాడు గ్రామానికి చెందిన వాస నారాయణరెడ్డి మీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్నట్టు ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం అయితే ఇప్పటివరకు ఈ మండలంలో అధ్యక్ష పదవి కమ్మ సమాజ వర్గానికి ప్రాధాన్యత ఇస్తుంది అయితే కమ్మ సమాజ వర్గానికి ఈ అధ్యక్ష పదవి కట్టుబడుతుందా రెడ్డి సమాజ వర్గానికి కట్టుబడుతుందా వేచి చూడాల్సిందే. అయితే ధన బలం అంగ బలం రాజకీయ బలం ప్రజలతో మమేకమయ్యే నాయకులకు ఈ పదవి కట్టుబడుతుందేమో వేచి చూద్దాం.

# మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన త్రిపురాంతకంలో వైకాపాలోని పార్టీ నాయకులు రెండు చోట్ల జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రివైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి ఉపసర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్బారావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం మన గ్రోమోర్ ఎరువుల కేంద్రం వద్ద మాజీ ఎంపీపీ కొట్ల సుబ్బారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సింగారెడ్డి పోలిరెడ్డిల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిలుకూరు భాస్కర్ రెడ్డి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎం-జన్మన్ పథకంతో నెరవేరిన గిరిజనుల ఇంటి కల



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని మర్రిపాలెం చెంచుగూడెంలో శనివారం ప్రధానమంత్రి జన్మన్ స్కీన్ కింద చెంచు గిరిజనులకు 75 ఇల్లు మంజూరయ్యాయి. ఇంటికి రెండు లక్షల 39 వేల రూపాయలు. హౌసింగ్ కింద రెండు లక్షలు ఉపాధి హామీపని ద్వారా రూ.27వేలు లెట్రిన్ రూములకు రూ.12వేలు మంజూరయ్యాయని వీటిని గిరిజన మహిళలకు ఇల్లు కట్టించేందు కు గిరిజన గూడెంలో ఉన్న వెంకటయ్య ఇల్లు కట్టడానికి ముందుకు రావడం వల్ల ఒక నెలలోనే పనులు మొదలుపెడ తామని హౌసింగ్ డిఇ సురేష్ బాబు, ఐటీడీఏ ఏపీవో సురేష్ కుమార్, హౌసింగ్ ఏఈ బి.శివశంకర్, మంతయ్య లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. పక్కా ఇల్లు కావాలన్న తన కల నెరవేరిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పెదగొల్లపల్లిలో రెవిన్యూ సదస్సు




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి గ్రామంలో శనివారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించిన మండల రెవెన్యూ అధికారులు ఈ సదస్సులో మొత్తం వచ్చిన అర్జీలు 12 వచ్చాయి ఆన్లైన్ కొరకు-6 ఇతరుల పేరు తొలగించు టకు -5, దారి సర్వే కొరకు-1 వచ్చాయి. గ్రామ సభకు తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి నాసర్, గ్రామ సర్వే అధికారి రాజశేఖర్, దేవాదాయ శాఖ ఈవో రాయల్ల శంకర్, గ్రామ సర్పంచ్ నక్కా అరుణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, పార్టీ కన్వీనర్ పోతురాజు బ్రహ్మచారి, పగడాల శ్రీనివాసరెడ్డి, పగడాల విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం జరుపుకునే పండుగ క్రిస్టమస్




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రపం చం మొత్తంలో ఎక్కువ దేశాలలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు లోక రక్షకుడని విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ తెలి పారు. బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలోని ఖాజీపాలెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా కనుల పండుగ నిర్వహించారు. చిన్నారులతో కలిసి సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ చేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామంలో పనిచేస్తున్న విద్యుత్ లైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## చంగళరాయుడు తోట సెమీ క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం చెంగళరాయుడు తోట నందు సెమి క్రిస్మస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, కూచిపూడి ఝాన్సీ రాణి, జాషువా,మందపాటి ఆంధ్రేయ, షాలెం, వంశీ,పల్లం సరోజిని,పల్లం జీవన్, కూచిపూడి శ్యాంసుందర్, ప్రసాద్,నజ్మ,హైమావతి, కొండలు, తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ అధికారి గాలి శ్రీనివాసరావు ఆరోగ్య సమస్య తో మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన ఆర్మీ జూనియర్ కమీషన్డ్ అధికారి గాలి శ్రీనివాసరావు(40)ఈ నెల 17న అనారోగ్య సమస్యలతో లక్నో లో సెంట్రల్ కమాండ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్రమంలో మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని శనివారం స్వగ్రామం ఐలవరం కు అధికారులు తరలించారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి. మెదడులో హైపోక్సిక్ గాయం కారణంగా చనిపోయినట్లు తెలిపారు.మృతునికి భార్య ఇరువురు పిల్లలున్నారు. శ్రీనివాసరావు అంతిమ యాత్రలో గ్రామం లోని మహిళలు పురుషులు తరలిరాగా పోలీసు లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, భట్టిప్రోలు తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,రేపల్లె డి ఎస్ పీ.ఎ శ్రీనివాసరావు,వేమూరు సి ఐ పి వి ఆంజనేయులు,కొల్లూరు ఎస్ ఐ జీ ఏడుకొండలు, మరియు భట్టిప్రోలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెద్దపులివర్రు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు పెద్దపులివర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు బేతాళ వరకుమార్ అధ్యక్షతన పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ దావూరి లలిత మల్లేశ్వరరావు హాజరయ్యి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయాలని దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాల వారధి అని,ఓడిపో యినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాం´న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు కే గోపి, కే నాగరాజు పున్నారావు, బుల్లయ్య వాక మధు,జిలుగు పూర్ణచంద్ర,సొంటి శీను,పోతురాజు,జంపని భీమయ్య వాకా కరంచంద్, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జేసీ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని విశ్వనాధపురం రైతు భరోసా కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని అక్కడ ఉన్న ఉద్యోగులను రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన మేరకు ధాన్యం పట్టుకునేందుకు గోనె సంచులు పదివేల గోతాలు అర్జెంటుగా తెప్పించాలని అక్కడ ఉన్న జిల్లా సివిల్ సప్లై అధికారిని జీ.వరలక్ష్మికి సూచించారు యంత్రాల ద్వారా కోసినవరి ధాన్యంలో కొంత తేమశాతం ఎక్కువగా ఉంటుందని అందుకు ఆరబోసుకుని కేంద్రాల ద్వారా ఇక్కడ ఇస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుకు మేలు చేకూరుతుందని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోనంకి అన్నారు తాను కూడా రైతు కుటుంబం నుంచే వచ్చానని రైతులకు ప్రభుత్వపరంగా సక్రమంగా డబ్బు రైతుల ఖాతాలో పడేవిధంగా ప్రభుత్వాన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని మూలలో ఉన్న ఖాళీ గోతాలను పరిశీలించారు. రైతులకు ఎన్ని గోతాలు అవసరమో వెంటనే తెప్పించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలోని రైతులకు ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారు వారికి ఎంత డబ్బు చెల్లింపు జరిగిందని జెసి గోపాలకృష్ణ రోనంకి ప్రశ్నించారు. అందుకు సమాధానంగా అక్కడే ఉన్న జిల్లా సీవి ల్ సప్లై అధికారిని జీ వరలక్ష్మి సమాధానం ఇస్తూ జిల్లాలో 33 ధాన్యం కొనుగోలు



కేంద్రాలు ఏర్పాటు చేశామని అందులో 178 రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇప్పటివరకు 1100 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 150 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని అందుకు కోటి యాభై లక్షలు రూపాయలు చెల్లించామని ఆమె సమాధానం ఇచ్చారు. గ్రామంలోని ఎంపీటీసీ సభ్యులు రైతు గుడిమెట్ల ముసలయ్య ను మీ ఖాతాలోకి డబ్బులు వచ్చాయా లేదా అని ప్రశ్నించగా తనకు వెంటనే డబ్బులు తన ఖాతాలో పడ్డాయని ముసలయ్య సమాధానం ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ గోపాల్ కృష్ణ వెంట సివిల్ సప్లై అధికారిని వరలక్ష్మి, జి.హరినాథ్ బాబు స్థానిక తహసిల్దార్ జి.శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారిని నీరజ, స్థానిక గ్రామ సర్పంచ్ కాటికి ఏడుకొండలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది ప్రేమ్ కుమార్, వెంగళరెడ్డి, రైతులు ఉన్నారు.

# వన్ వీక్ ఆన్ లైన్ వర్క్ షాప్ ఆన్ మ్యాథమెటిక్స్

బాపట్ల , మేజర్‌న్యూస్: జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంకేతిక విద్యార్థులలో గణితశాస్త్రంపై మక్కువ పెంచుతూ,వారిలో కంప్యూటేషనల్ స్కిల్స్ పెంచడానికి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం వారు గత వారం రోజులుగా నిర్వహిస్తున్నటువంటి వన్ వీక్ ఆన్లైన్ వర్క్ షాప్ ఆన్ మేథమాటిక్స్ బ్రిడ్జింగ్ ఐడియాస్ అండ్ ఇన్నోవేషన్స్ శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మందికి పైగా సాంకేతిక విద్యార్థులు పాల్గొనటం విశేషం.ఈ సందర్భంగా కన్వీనర్ డాక్టర్ కె.వి.ఎల్.ఎన్ ఆచార్యులు మాట్లాడుతూ ఇటువంటి విలక్షణ కార్యక్రమాల వల్ల సాంకేతిక విద్యార్థులలో గణిత శాస్త్ర ఆవశ్యకతను,గణిత శాస్త్ర పటిమను మరియు గణిత శాస్త్రం పై మంచి పట్టును సాధించటానికి ఉపయోగపడతాయని తెలుపుతూ ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్స్ కి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ రూపకల్పన నుండి వెన్నుతట్టి



ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు ఉపయోగపడే విలక్షణమైన కార్యక్రమాలు నిర్వహించటానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమా న్యం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని, ముఖ్యంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు కీ,సెక్రెటరీ మానం నాగేశ్వరరావు కీ ఇతర గవర్నింగ్ సభ్యులందరికీ ఈ సందర్భంగా డా. ఆచార్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గణిత శాస్త్ర ఆధ్యాపకులు డాక్టర్ ఎం. బాలయ్య చక్కగా నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ గా విచ్చేసినటువంటి డాక్టర్ రామలింగేశ్వర రావు డేటా విసువలైజేషన్ పై విద్యార్థులకు మంచి అవగాహన ను కల్పించారు.

# సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలి

రేపల్లె మేజర్ న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని రేపల్లె ఎంపీడీవో ఎం శోభారాణి అన్నారు. రేపల్లె మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెనుమాల సుశీల అధ్యక్షతన శనివారం జరిగింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశానికి సర్పంచులు గ్రామ కార్యదర్శులు ఎంపిటీసీలు జడ్పిటిసిలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని శాఖల వారీగా రేపల్లె మండలంలో ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న పనులు గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల




ను ప్రజలకు ఎప్పటికప్పుడు గ్రామ కార్య దర్శిలు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మి నెహ్రూ ప్రభాకర్, పీత వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఫరీద్, ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసి బొర్రా లక్ష్మి శ్రీనివాస్ రావు గ్రామ పంచాయతీల విస్తరణ అధికారి వి వి డి ప్రసాద్.. పరిషత్ ఏవో రమేష్ బాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

కంభం, మేజర్‌న్యూస్: పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కంభంలోని కందులాపురం సెంటర్లో తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసిపి ఇన్చార్జి కుందూరు.నాగార్జున రెడ్డి పాల్గొని భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె. చెన్నారెడ్డి, వైసిపి నేత చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, ఎంపీపీ తులసమ్మ, వైసిపి అధ్యక్షుడు గొంగటి చెన్నారెడ్డి, కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసిం, కందులాపురం సర్పంచ్ బత్తుల రజని, వైస్ ఎంపీపీలు సయ్యద్ ఆసియా, ఎన్.రామ్మూర్తి, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ సలీం,



ఎంపీటీసీలు ఆనంద్ ప్రదీప్, ఎస్.ఎండి.రఫీ, మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ హుస్సేన్ బాషా, మాజీ ఎంపిటిసి షేక్ జాకీర్, షేక్ డిష్ మున్నా, సాంబశివారెడ్డి, చిన్న కంభం సర్పంచ్ షేక్ రసూల్, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవికుమార్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో వైఎస్ఆర్ సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేసి కార్య కర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడారు.వైఎస్ఆర్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ,అట్ల నాగేశ్వరరెడ్డి, యల్లావుల నాని,షేక్ ఆసీఫ్ అలీ,కం కిపాటి నాగరాజు,కాసాని వరప్రసాద్,షేక్ తాజ్ ,మల్లెల వెంకటేశ్వర్లు,అక్కల శ్రీనివాసరె డ్డి, సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, రమణా రెడ్డి,ఇమ్రాన్ ,షంసుద్దీన్ ,తాతపూడి మనోహర్ ,యారం బాబూరా వు ,ఇస్సాకు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఒత్తిడిని అధిగమించవచ్చు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణం సాయి చైతన్య డిగ్రీ కాలేజ్, రాచర్ల జిల్లాపరిషత్ హైస్కూల్, రాచర్ల ఫారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురు కుల బాలికల పాఠశాల నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయ ణరెడ్డి ఆధ్వర్యంలో ధ్యానం చేపించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లా డూతూ విద్యార్థిని విద్యార్థులు రోజు సామూహికంగా ధ్యానం చేస్తే ఒత్తిడిని అడిగమించవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు రామ్ నాయక్ ప్రిన్సిపల్ మేరీ, రమణారెడ్డి, శేఖర్, సాయి, చైతన్య డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రంగస్వామి రెడ్డి, సుబ్బారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒత్తిడి నుండి విముక్తి కోసం ధ్యానం ఎంతో అవసరం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ మెడిటేషన్ డే శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ విచ్చేశారు..ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు రాజుగారు మాట్లాడుతూ ప్రతిరోజు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని గురవుతున్నారని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని, ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యమన్నారు. . ధ్యానం ఆవశ్యకతను గుర్తించి ఐక్య రాజ్య సమితి లో వరల్డ్ మెడిటేషన్ డే డిసెంబరు 21న జరుపుకోవాలని నిర్ణ యం తీసుకున్నారు. ధ్యానం ద్వారా మన మైండ్ కు వచ్చే బలం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.